## వైభవంగా.. శ్రీ కోదండరాముడి కళ్యాణం

పట్టు వస్త్రాలు, ముత్యాల తలంబ్రాలు సమర్పించిన సీఎం చంద్రబాబు నాయుడు దంపతులు

- తెలుగుదనం ఉట్టిపడేలా రాములవారి కల్యాణ ప్రాంగణం
- త్రేతాయుగం నాటి జనకపురిని తలపించిన కళ్యాణ వేదిక
- ప్రత్యేకంగా వరి గింజలతో మండపం
- సాంప్రదాయబద్దంగా వేద మంత్రాల మధ్య కళ్యాణ క్రతువు
- భారీగా తరలివచ్చిన భక్తజనం..
- తొలిసారిగా భక్తులకు స్వామివారి ముత్యాల తలంబ్రాలు పంపిణీ
- ఉదయం నుంచే ఉచిత అన్నప్రసాద వితరణ




నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

వైఎస్ఆర్ కడప

శనివారం 12 ఏప్రిల్ 2025 : పేజీలు 8


# కళ్యాణ వైభోగమే..!

## కన్నులపండుగగా శ్రీ సీతారాముల కళ్యాణం







కడప బ్యూరో - మేజర్ న్యూస్

ఒంటిమిట్ట శ్రీ సీతా కోదండరామ స్వామి కళ్యాణం పండువెన్నెలలో అంగరంగ వైభవంగా జరిగింది. సాంప్రదాయబద్దంగా వేదమంత్రాల మధ్య కళాణ్యం కన్నుల పండుగగా సాగింది. ప్రభుత్వం తరుపున ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఆయన సతీమణి నారా భువనేశ్వరీ దంపతులు పట్టువస్త్రాలు, ముత్యాల తలంబ్రాలు సమర్పించగా తిరుమల తిరుపతి దేవస్థానం ఆస్థాన వేద పండితులు కళ్యాణ క్రతువు పూర్తి చేశారు. లక్షల మంది భక్తులు కళ్యాణాన్ని తిలకిస్తూ భక్తిపారవశ్యంలో మునిగిపోయారు. సీతారామ కళ్యాణమంటే లోక కళ్యాణమేనని భక్తులు పులకించిపోయారు. కళ్యాణ వేదిక ఆధ్యాత్మిక శోఖ సంతరించుకుంది. త్రేతాయుగంనాటి జనకపురిని గుర్తుకు తెచ్చేలా కల్యాణవేదికను అందంగా తీర్చిదిద్దారు. జిల్లా నుంచే కాకుండా అన్నమయ్య, చిత్తూరు, తిరుపతి, సత్యసాయి, అనంతపురం జిల్లాల నుంచి కూడా భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. భక్తుల సౌకర్యార్థం టీటీడీ అన్ని ఏర్పాట్లు చేసింది. తొలిసారిగా స్వామివారి ముత్యాల తలంబ్రాలను భక్తులకు పంపిణీ చేశారు. వార్త 2పేజీలో

### ఘనంగా ప్రారంభమైన
# ఉరుసు మహోత్సవం

నేడు గంధం - రేపు ఉరుసు



**కమలాపురం, మేజర్‌న్యూస్ :** పట్టణంలో వెలసి న దర్గా -ఏ-గఫారియా, ఖాదరియా ఉరుసు మహొత్సవాలు అంగరంగ వైభవంగా ప్రారంభం అయ్యాయి. దర్గా పీఠాధిపతి (ముత పల్లి), సజ్జాద్ ఏ నషీన్ మహమ్మద్ ఫైజుల్ గఫార్ షా ఖాద్రి ఆధ్వర్యంలో మిగతా 2పేజీలో

### నేడు ఇంటర్
# ఫలితాలు

విడుదల చేయనున్న విద్యాశాఖ మంత్రి నారా లోకేష్



**కడప ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్:** ఏపీలో ఇంటర్ ఫలితాలకు ముమూర్తం ఫిక్స్ అయింది. (శనివారం) 12వ తేదీన ఇంటర్ ఫలితాలు విడుదల చేయాలని ఏ పి ఇంటర్ బోర్డ్ నిర్ణయించింది. ఉద యం 11 గంటలకు మిగతా 2పేజీలో

### రేషన్ బియ్యంపై
# విజిలెన్స్ దాడులు

16.45 క్వింటాళ్ల బియ్యం పట్టివేత



**రాజుపాళెం,మేజర్ న్యూస్:** మండల పరిధిలోని వాసుదేవపురం గ్రామంలో ఎస్సీ కాలనీలో అక్రమంగా నిల్వఉంచిన 16.45 క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని శుక్రవారం సివిల్ సప్లై విజిలెన్స్ అధికారులు దాడులు నిర్వహించి పట్టుకున్నారు గ్రామం వెలుపల ఉన్న మిగతా 2పేజీలో

# నేడు ఇంటర్ ఫలితాలు

(మొదటి పేజీ తరువాయి)

మంత్రి లోకేష్ ఇంటర్మీడియట్ ఫలితాలు విడుదల చేయనున్నారు. ఈ సారి ఫలితాలు ఇంటర్ వెబ్ సైట్‌తో పాటుగా వాట్సాప్ గవర్నెన్స్ నెంబర్ 9552 300009కు హాయ్ అని మెసేజ్ పంపి ఫలితాలు తెలుసుకోవచ్చని ప్రభుత్వం వెల్లడించింది. ఇంటర్ ఫలితాల కోసం ఈ సంవత్సరం టెన్త్, ఇంటర్ హాల్ టికెట్లు విడుదల చేసినట్టుగానే వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా ఫలితాలు కూడా విడుదల చేసేందుకు సన్నాహాలు చేస్తున్నారు. ఈ సారి ఫలితాలను వాట్సాప్ నంబర్ 95523 00009 లేదా అధికారిక వెబ్సైట్‌లో విద్యార్థులు తమ ఫలితాలను తెలుసుకునేలా ఏర్పాట్లు చేస్తున్నారు. ఫలితాల ప్రకటన అనంతరం విద్యార్థుల సౌలభ్యం కోసం మార్కుల జాబితాను వివిధ మార్గాల్లో అందు బాటులో ఉంచనున్నట్లు బోర్డు వివరించింది.

# ఘనంగా ప్రారంభమైన ఉరుసు మహోత్సవం

(మొదటి పేజీ తరువాయి)



అశేష భక్త జన సందోహం నడుమ శుక్రవారం సాయంత్రం ఉరుసు ఉత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. గంధం ఇంటి నుంచి ప్రత్యేకంగా అలంకరించిన చాందినిలో నష్టాన్ జెండాను ఊరేగింపుగా తీసుకు వచ్చారు. జెండా ఊరేగింపు తాళిం, మార్కెట్, చౌక్ సెంటర్ మీదుగా పెద్ద దర్గాకు చేరుకుంది. ఊరేగింపులో ప్రత్యేక డప్పు కళాకారుల వాయిద్యాల నడుమ యువత వివిధ రకాల నృత్యాలు చేశారు. తమిళనాడు నుంచి ప్రత్యేకంగా తెచ్చిన బాణా సంచా పెద్ద ఎత్తున పేల్చుతూ ఊరేగింపు నిర్వహించారు. ఊరేగింపు అనంతరం నషాన్ జెండాను దర్గా ఆవరణంలో ఆవిష్కరించారు. జెండా ఆవిష్కరణ ఉరుసు ఉత్సవాల ప్రారంభానికి సూచిక. రాష్ట్రం నలు మూలల నుంచే కాక తమిళనాడు, కర్ణాటక, మహారాష్ట్ర, కేరళ రాష్ట్రాల నుంచి తరలివచ్చిన అశేష భక్త జనుల సమక్షంలో హజరత్ అబ్దుల్ గఫార్ షా ఖాద్రి, దస్తగిరిషా ఖాద్రి, మౌలానా మౌల్వి మొహిద్దీన్ షా ఖాద్రి, హాజీ హజరత్ జహీరుద్దీన్ షా ఖాద్రిల మజార్లపై పూల చాదర్లు సమర్పించారు. ప్రత్యేక ఫాతెహ చేశారు. అనంతరం భక్తులకు పెద్ద ఎత్తున గఫార్ షా ఖాద్రి, దస్తగిరిషా ఖాద్రి, మౌలానా మౌల్వి మొహిద్దీన్ షా ఖాద్రి, హాజీ హజరత్ జహీరుద్దీన్ షా ఖాద్రిల మజార్లపై పూల చాదర్లు సమర్పించారు. ప్రత్యేక ఫాతెహ చేశారు. అనంతరం భక్తులకు పెద్ద ఎత్తున అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పీఠాధిపతి సోదరులు దస్తగిరి షా ఖాద్రి, మౌలానా ఖాద్రి, గౌస్ పాక్, జియా, ఇస్మాయిల్, సర్ఫరాజ్, గ్రామ ప్రజలు, పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. రాత్రి టి. హుసేన్ మియా కుటుంబ సభ్యులు అన్నదానం నిర్వహించారు.

**నేడు గంధం:**

కమలాపురం పెద్ద దర్గాగా విరజిల్లుతున్న దర్గా-ఏ-గఫారియా భాదరియాలో శనివారం రాత్రి గంధం మహోత్సవం వైభవంగా నిర్వహించనున్నారు. రాత్రి ప్రముఖ ఖవ్వాల్ ల మధ్య గొప్ప బవ్వాలీ పోటీ నిర్వహించనున్నారు.

# రేషన్ బియ్యం పై విజిలెన్స్ దాడులు

(మొదటి పేజీ తరువాయి)

నరేంద్ర రేకుల షెడ్డులో నిల్వ ఉంచిన రేషన్ బియ్యాన్ని స్వాధీనం చేసుకున్నారుఈ రేషన్ బియ్యానికి సంబంధించి పంచనామ నిర్వహించి కేసు నమోదు చేశారు ఈ దాడుల్లో సివిల్ సప్లై డిప్యూటీ తహశీల్దార్ మల్లికార్జున ఫుడ్ఇన్స్పెక్టర్ మహేంద్ర నాథ్ రెడ్డి గ్రామ రెవెన్యూ అధికారి కందుల రాజశేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

# కళ్యాణ వైభోగమే..!

(మొదటి పేజీ తరువాయి)

ఒంటిమిట్ట శ్రీ కోదండ సీతారామస్వామి కళ్యాణం శుక్రవారం అత్యంత వైభవంగా నిర్వహించారు. సాయంత్రం 6:30 నుండి రాత్రి 8:30 గంటల మధ్య కళ్యాణ క్రతువు జరిగింది. కళ్యాణ వేదిక ప్రత్యేక సాంప్రదాయ పుష్పాలతో సర్వాంగసుందరంగా తీర్చిదిద్దడంతో ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది. టీటీడీ ఉద్యానవన విభాగం ఆధ్వర్యంలో తెలుగు సంప్రదాయం ఉట్టిపడేలా త్రేతాయుగంనాటి జనకపురిని గుర్తుకు తెచ్చేలా కల్యాణవేదికను అందంగా తీర్చిదిద్దారు. వేదిక రంగురంగుల పుష్పాలతో చూపరులకు ఆహ్లాదాన్ని పంచింది. వేదికపై, ప్రాచీన ఆలయాలలోని కళాకృతులు, దశావతారాల సెట్టింగు ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. సీతారాముల కల్యాణాన్ని వీక్షించేందుకు వచ్చిన భక్తులు పుష్పాల అలంకరణ చూసి ముగ్ధులయ్యారు. ప్రత్యేకంగా వరి గింజలతో మండపం ఏర్పాటు, చెరుకులు, టెంకాయ గెలలు, టెంకాయపూత, అరటి ఆకులు, మామిడాకులు, మామిడికాయలు, హెలికానియమ్స్, టార్చ్ జింజర్, నీలం ఆర్కిడ్, రెడ్ ఆంథూరియం తదితర విదేశీ జాతుల పుష్పాలతో కల్యాణవేదికను అలంకరించారు. ఇందుకోసం 4 టన్నుల సంప్రదాయపుష్పాలు, 60 వేల కట్ ఫ్లవర్స్ వినియోగించారు. మొదట శ్రీ సీతారాముల ఉత్సవమూర్తుల శోభాయాత్ర కల్యాణవేదిక వరకు వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా కల్యాణవేదిక వద్ద ఎదుర్కోలు ఉత్సవం నిర్వహించారు. స్వామి, అమ్మవార్ల ఉత్సవమూర్తులను ఎదురెదురుగా ఉంచి పూలమాలలు మార్చుకునే ప్రక్రియనే ఎదుర్కోలు ఉత్సవం అంటారు. ఎదుర్కోలు ఉత్సవంలో అమ్మవారి తరఫున ఆచార్య చక్రవర్తుల రంగనాథ్ స్వామి వారి తరఫున ఆచార్య ఆకెళ్ళ విభీషణ శర్మ పాల్గొన్నారు. అంతకు ముందు రాష్ట్ర ప్రభుత్వం తరుపున స్వామివారికి పట్టు వస్త్రాలు, ముత్యాల తలంబ్రాలను రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఆయన సతీమణి నారా భువనేశ్వరితో కలసి సమర్పించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సంప్రదాయ పంచెకట్టులో ఆలయ ప్రవేశం చేశారు. ముఖ్యమంత్రి దంపతులకు వేద పండితులు, అర్చకులు, టిటిడి దేవస్థాన సిబ్బంది, అధికారులు ఆలయ సంప్రదాయబద్ధంగా స్వాగతం పలికారు. ఈసందర్భంగా పండితులు ఒంటిమిట్ట కోదండ స్వామి ఆలయ ప్రసిద్ధి గురించి సీఎం దంపతులకు వివరించారు. అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించి వారికి తీర్థప్రసాదాలు అందజేశారు. అనంతరం రంగ మండపంలో ముఖ్యమంత్రి దంపతులకు అర్చకులు వేద ఆశీర్వాదం చేశారు. స్వామివారిని దర్శించుకున్న అనంతరం ముఖ్యమంత్రి దంపతులకు తిరుమల వేదపండితుల ఆధ్వర్యంలో విర్వహించే కల్యాణ వేదిక వద్దకు చేరుకున్నారు. కళ్యాణాన్ని తిలకించారు. 52 ఎకరాలలో ఏర్పాటు చేసిన కల్యాణ వేదిక ప్రాంగణం వద్ద ఉన్న 147 గ్యాలరీలలో 60 వేల మంది సౌకర్యవంతంగా కూర్చుని వీక్షించేందుకు ఏర్పాటు చేశారు. వేలాదిగా హాజరైన భక్తులు స్వామివారి కల్యాణోత్సవాన్ని తన్మయత్వంతో తిలకించారు. రాములవారి కల్యాణానికి సంబంధించి సీతమ్మవారి కోరికను శాస్త్రరీత్యా తెలిపే కాంతకోరిక కార్యక్రమాన్ని 6 గంటలకు వేదిక మీద అర్చకులు నిర్వహించారు. సాయంత్రం 6.30 గంటలకు ఎదుర్కోలు ఉత్సవం నిర్వహించారు. రాత్రి 7 గంటలకు శ్రీ సీతారాముల కల్యాణం ప్రారంభమైంది. ముందుగా భగవత్ విజ్ఞాపనం, సభ అనుజ్ఞ, లోకకల్యాణం కోసం సంకల్పం చేయించారు. కల్యాణంలోని పదార్థాలన్నీ భగవంతునిమయం చేసేందుకు పుణ్యాహవచనం నిర్వహించారు. ఆ తరువాత రక్షాబంధనం, యజ్ఞోపవీతధారణ, వరప్రేశనం(కన్యావరణం), మధుపర్కార్చనం చేశారు. మహాసంకల్పం అనంతరం కన్యాదానం చేసి సీతారామచంద్రుల ప్రవరలను చదివారు. రాములవారి వంశస్వరూపాన్ని స్తుతించారు. అగ్నిప్రతిష్టాపన తరువాత సీతా రాముల తల మీద జీలకర్ర, బెల్లం ఉంచి శాస్త్రోకంగా కల్యాణ వేడుక నిర్వహించారు. తరువాత మంగళాష్టకం, చూర్ణిక పఠించి, మాంగళ్యసూత్ర పూజ,



మంగళసూత్రధారణ, అక్షతారోపణం చేపట్టారు. స్వామి నివేదన, వేదస్వస్తి, మహదాశీర్వచనంతో కల్యాణఘట్టం పూర్తయింది. ఈ గ్యాలరీలు పూర్తిగా నిండి భక్తులు బయట ప్రత్యేక ఎల్ఈడీ తెరలపై కళ్యాణాన్ని తిలకించారు.

**ఓ రామ నీ నామమేమి రుచిరా.....**

శ్రీ సీతారాముల కల్యాణోత్సవం సందర్భంగా కల్యాణ వేదికపై ఎస్వీ సంగీత నృత్య కళాశాల అధ్యాపకులు శ్రీమతి వందన, కళాశాల విద్యార్థులు ఆలపించిన సంకీర్తనలు భక్తులను మైమరిపించాయి. అధ్యాపకులు, విద్యార్థులు ఆలపించిన " రామరామ రఘురామ పరాత్పర....., పాహి కళ్యాణ రామ పావన గుణ రామ... ఎక్కడ జూచిన మన శ్రీ రాముడే....." తదితర సంకీర్తనలు భక్తులను మంత్రముగ్ధులను చేశాయి. కుప్పంకు చెందిన శ్రీ మూర్తి బృందం మంగళ ధ్వని ఆహుతులను అలరించింది.

**ముఖ్యమంత్రికి ఘనస్వాగతం..**

రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కడప విమానాశ్రయం నుండి రోడ్డు మార్గాన బయలుదేరి సాయంత్రం 6 గంటలకు ఒంటిమిట్టలోని టీటీడీ అదితి గృహం చేరుకున్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రికి దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి, టీటీడీ చైర్మన్ బి ఆర్ నాయుడు, ఈఓ శ్యామల రావు, జేఈవో వీరబ్రహ్మం, టీటీడీ పాలక వర్గ సభ్యులు మడకసిర ఎమ్మెల్యే ఏం.ఎస్ రాజు, జ్యోతుల నెహ్రూ, భాను ప్రకాష్ రెడ్డి లు పుష్పగుచ్ఛం అందించి స్వాగతం పలికారు. ఈకార్యక్రమంలో అనకాపల్లి లోకసభ సభ్యులు సీఎం రమేష్, జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి, పులివెందుల టీడీపీ ఇంచార్జ్ బీటెక్ రవి తదితరులు పాల్గొన్నారు.

**శ్రీ సీతారామ లక్ష్మణులకు స్వర్ణ కిరీటాలు**

ఒంటిమిట్టలోని శ్రీ కోదండ రామాలయానికి సుమారు రూ.6.60 కోట్ల విలువైన మూడు వజ్రాలు పొదిగిన స్వర్ణ కిరీటాలను, పెన్నా సిమెంట్స్ అధినేత ప్రతాప్ రెడ్డి వారి కుటుంబ సభ్యులతో కలిసి శుక్రవారం విరాళంగా అందించారు. దాదాపు 7 కేజీల బంగారంతో తయారు చేసిన ఈ స్వర్ణ కిరీటాలను ఆలయంలో టీటీడీ చైర్మన్ బిఆర్ నాయుడు, ఈవో శ్యామలరావులకు దాత అందించారు. అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించి, ఈ కిరీటాలను శ్రీ సీతారామ లక్ష్మణుల మూలమూర్తులకు అలంకరించారు.

**శ్రీ కోదండరాముడి సేవలో శ్రీవారి సేవకులు..**

బ్రహ్మోత్సవాలకు విచ్చేసే లక్షలాదిమంది భక్తులకు శ్రీవారి సేవకులు విశేష సేవలందిస్తున్నారు. సాధారణ రోజులలో కడప, రాజంపేట, ప్రొద్దుటూరు, రాయచోటి నుండి దాదాపు వెయ్యమంది, ఏప్రిల్ 11వ తేదీ శ్రీ సీతారాముల కల్యాణం సందర్భంగా ఎండ వేడిని కూడా లెక్కచేయకుండా 2,500 మందికి పైగా శ్రీవారి సేవకులు సేవలందించారు. ఏప్రిల్ 11వ తేదీ శ్రీసీతారాముల కల్యాణానికి విచ్చేసే లక్షలాదిమంది భక్తులకు అందజేసేందుకు పిఏసిలో అక్షింతలు, ముత్యం, కంకణం కలిపి ప్యాక్ చేశారు. అదేవిధంగా అన్నప్రసాదాల ప్యాకింగ్ మరియు పంపిణీ, వాటర్ బాటిళ్ళు, మజ్జిగ ప్యాకెట్లు, క్యూలైన్ల క్రమబద్ధీకరణలో శ్రీవారి సేవకులు విశేష సేవలు అందించారు. ప్రత్యేకంగా మహిళా ఉద్యోగులు, వ్యాపారులు, గృహిణులు స్వామివారిపై ఉన్న భక్తితో ఉదయం 8 నుండి రాత్రి 10 గంటల వరకు బ్రహ్మోత్సవాలలో వివిధ విభాగాలలో సేవలందిస్తున్నారు.





# నేడు ఖాజీపేట మండలంలో విద్యుత్ అంతరాయం

**కాజీపేట ఏ.ఈ. టి.నాగరాజు**

**ఖాజీపేట, మెజర్‌న్యూస్ :** ఖాజీపేట మండల విద్యుత్ వినియోగదారులకు నేడు రెండవ శనివారం సబ్ స్టేషన్ లైన్లు మరమత్తల నిమిత్తం ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 02 గంటల వరకు సరఫర నిలిపివేయడం జరుగుతుందని ఖాజీపేట విద్యుత్ అధికారి ఏఈ టి నాగరాజు వినియోగదారులకు ప్రజలకు సహకరిం చాలని కోరారు.

# నేడు పలు సబ్‌షన్లలలో విద్యుత్ అంతరాయం

**లింగాల, మేజర్‌న్యూస్:** లింగాల మండలంలోని పలు సబ్ స్టేషన్లలో శనివారం ఉదయం 6.00 గంటల నుండి మధ్యాహ్నం 1.00 గంట వరకు 132/33 కేవి పులివెందుల సబ్ స్టేషన్ లో మెయింటెనెన్స్ కారణంగా 33 కేవి మురారి చింతల ఫీడర్ పరిధిలోని 33/11 కె.వి. సబ్‌స్టేషన్లలో అంబకపల్లి, హిరోజిపురం, మురారి చింతల సబ్ స్టేషన్‌లకు విద్యుత్ అంతరాయం ఏర్పడుతుంది. కావున దయచేసి రైతులందరూ సహకరించాలని లింగాల, మరియు వెలిదండ్ల, విద్యుత్ ఏ.ఈ. రమేష్ బాబు తెలిపారు.

# నేడు విద్యుత్ అంతరాయం : డీఈఈ

**పోరుమామిళ్ల, మేజర్‌న్యూస్:** పోరుమామిళ్ల సబ్ స్టేషన్ 33/11 కె.వి నందు మరమ్మతులను దృష్టిలో ఉంచుకొని పోరుమామిళ్ల పట్టణము పరిసర ప్రాంతాల పరిధిలో నేడు (రెండవ శనివారం) ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయడం జరుగుతుందని పోరుమామిళ్ల డీఈఈ రవి చంద్రశేఖర్ మరియు ఏఈ వెంకట మహేష్‌లు తెలిపారు. కావున విద్యుత్ వినియోగదారులు పై విషయాన్ని గమనించి సహకరించవలసిందిగా విజ్ఞప్తి చేశారు.

## నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

కమలాపురం, మేజర్‌న్యూస్: కమలాపురం పరిధిలోని కొన్ని ప్రాంతాల్లో రెండో శనివారంను పురస్కరించుకుని విద్యుత్ సరఫరాలో అంతరాయం విధిస్తున్నట్లు ఏపీఎస్పీడీసీఎల్ ఏఈ చాంద్ బాషా శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. మరమ్మతుల కారణంగా శనివారం మండలంలోని కోగటం, పందిళ్లపల్లె, చిన్నచెప్పలి, లేటపల్లె, సముద్రంపల్లె సబ్ స్టేషన్లలో కూడా మరమ్మతుల కారణంగా విద్యుత్ సరఫరాలో అంతరాయం విధిస్తున్నట్లు ఆయన అందులో పేర్కొన్నారు. అలాగే నగర పంచాయతీ పరిధిలోని మారుతి నగర్, వికలాంగుల కాలనీ, గండ్లూరు కాలనీ, బీడీ కాలనీలో ఉదయం 9 నుంచి 12 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం విధిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. కావున విద్యుత్ వినియోగదారులు ఈ విషయాన్ని తెలుసుకుని విద్యుత్ అధికారులకు సహకరించాలని ఆయన అన్నారు.

**వేములలో విద్యుత్ సరఫరాలో అంతరాయం**

వేముల మండలం లోని స్థానిక వి.కొత్తపల్లి నందు శనివారం ఉదయం 9 నుంచి 12 గంటల వరకు వి. కొత్తపల్లి సబ్ స్టేషన్ పరిధిలో మరమ్మతుల కారణంగా విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉన్నట్లు వేముల మండల ఎలక్ట్రికల్ ఏ ఈ శ్రీనివాసులు శుక్రవారం సాయంకాలం ఒక ప్రకటనలో తెలిపారు. శనివారం ఉదయం 9-00 గంటల నుంచి 12-00 గంటల వరకు సబ్ స్టేషన్ పరిధిలో పూర్తిగా అన్ని ఫీడర్ లో విద్యుత్ సరఫరా నిలిపివేయబడును అని కావున రైతు సోదరులు, విద్యుత్ వినియోగదారులు సహకరించాలని కోరారు.

# శ్రీ సీతా రామ కళ్యాణం దర్శించడం మన అదృష్టం

**మీ భక్తిని చూసి ఆకర్షితుడినయ్యాను**
**ఒంటిమిట్టను దేవాలయ పర్యాటక హబ్‌గా అభివృద్ధి చేస్తాం**
**కొండలపై ఆయుర్వేద మొక్కల పెంపకం**
**తిరుమలలో గోవింద నామం మాదిరిగా వొంటిమిట్టలో 'జై శ్రీరామ్' నినాదమే ప్రతిధ్వనించాలి**
**ఒంటిమిట్టలోనూ త్వరలో అన్నప్రసాదం ప్రారంభం**
**శ్రీరాముడు పవిత్ర కుటుంబ సంబంధాలకి ఆదర్శం**
**శ్రీరాముని వారసత్వాన్ని ముందుకు తీసుకెళ్లాలి**
**రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు**



కడప ప్రతినిధి - మేజర్‌న్యూస్: కడప జిల్లాలోని ఒంటిమిట్టలో జరిగిన భవ్యమైన సీతా రామ కళ్యాణ మహోత్సవం ముగిసిన తర్వాత, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రసంగిస్తూ, శ్రీరామ రాజ్యాన్ని మళ్ళీ స్థాపించాలనే తపన తనదని, ప్రజలందరూ శ్రీరాముడు చూపించిన నీతి, ధర్మ మార్గాన్ని అనుసరించి జీవించాలని ఆకాంక్షించారు. కళ్యాణ వేదిక వద్ద జరిగిన ఈ సీతారాముల కళ్యాణాన్ని తిలకించేందుకు భారీగా తరలివచ్చిన భక్తులను ఉద్దేశించి ముఖ్యమంత్రి మాట్లాడుతూ, ఈ దివ్య కళ్యాణాన్ని వీక్షించడం ప్రతి ఒక్కరికీ అదృష్టంగా పేర్కొన్నారు. శ్రీరాముడు ఒక వాగ్దానాన్ని ఎలా నిలబెట్టుకోవాలో, తండ్రి ఆజ్ఞను ఎలా విధిగా పాటించాలో, కుటుంబ బంధాలను ఎలా పరిపూర్ణంగా పోషించాలో తెలియజేశారని సీఎం అన్నారు. "తిరుమలలో గోవింద నామం ప్రతిధ్వనిస్తున్న విధంగా, ఒంటిమిట్టలో 'జై శ్రీరామ్' నినాదమే మిన్నగా వినిపించాలి. రాష్ట్ర విభజన తర్వాత వొంటిమిట్టను ప్రధాన పుణ్యక్షేత్రంగా అభివృద్ధి చేయడానికి ఈ ఆలయాన్ని దశాబ్ద కాలం క్రితమే టిటిడి కి ఇవ్వడమైనదన్నారు. "ఈ సంతోషకరమైన సందర్భంగా, తిరుమల మాదిరిగా వొంటిమిట్టలో కూడా అన్నప్రసాదం ప్రారంభించాలన్న నిశ్చయాన్ని టిటిడి ఛైర్మన్ బీఆర్ నాయుడు తీసుకోవాలని కోరుతున్నాను," అని భక్తుల హర్షధ్వానాల నడుమ తెలిపారు. ఒంటిమిట్టను పుణ్యభూమిగా మార్చేందుకు ఇక్కడి కొండలపై ఆయుర్వేద మొక్కలను నాటనున్నట్టు తెలిపారు. అదేవిధంగా ఒంటిమిట్టను దేవాలయ పర్యాటక హబ్‌గా అభివృద్ధి చేస్తామని వెల్లడించారు. భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో దేశం అన్ని రంగాల్లో అభివృద్ధి చెంది 2047 నాటికి ప్రపంచంలో నంబర్ వన్ దేశంగా మారుతుంది అని సీఎం చెప్పారు. తర్వాత టిటిడి ఛైర్మన్ బీఆర్ నాయుడు మాట్లాడుతూ ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు ఒంటిమిట్టలో అన్నప్రసాదం త్వరలో ప్రారంభిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇంచార్జి మంత్రి సవిత, దేవాదాయ ధర్మాదాయ శాఖా మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి, టీటీడీ ఈవో జే.శ్యామల రావు, జిల్లా కలెక్టర్ డా.శ్రీధర్ చెరుకూరి, ప్రజాప్రతినిధులు, బోర్డు సభ్యులు అధికారులు, పాల్గొన్నారు.

## ఘనంగా పూలే జయంతి వేడుకలు

**వెనుకబడిన కులాల అభ్యున్నతి కొరకు పాటుపడిన వ్యక్తి పూలే : ఏపిటిఎఫ్**



పోరుమామిళ్ల మేజర్‌న్యూస్: పోరుమామిళ్ల ఏపీటీఎఫ్ రీజియన్ కార్యాలయం నందు పూలే జయంతిని ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నిర్వహించారు. అనంతరం ఏపీటీఎఫ్ జిల్లా కార్యదర్శి శ్రీనివాసుల రెడ్డి మాట్లాడుతూపూలే సామాజికవేత్త, ఉద్యమకారుడు, సంఘ సేవకుడైన పూలే 1827 ఏప్రిల్ 11 జన్మించినాడు. చిన్నప్పుడే మానవ హక్కుల ప్రాథమిక సూత్రాలపై జ్ఞానాన్ని సంపాదించాడు. శివాజీ జార్జ్ వాషింగ్టన్ జీవిత చరిత్రలు ప్రభావితం చేయడం వల్ల దేశభక్తి నాయకత్వ గుణాలు అలవాటు అయ్యాయి. 1869లో పౌరోహిత్యం యొక్క బండారం పుస్తక రచన చేశాడు. 1885లో హెచ్చరిక బుక్లెట్‌లో ప్రార్థన సమాజం, బ్రహ్మ సమాజం తదితర బ్రాహ్మణీయ సంస్థల మీద తీవ్ర విమర్శలు చేశాడు. 1891లో పూలే రచించిన సార్వజనిక సత్య ధర్మ పుస్తకం ఆయన మరణానంతరం ప్రచురితమైంది. ప్రతి ఒక్కరికి సమాన స్వేచ్ఛ హక్కును తీర్మానించాడు. సత్యశోధక సమాజం తరఫున ప్రారంభించిన దీనబంధు వారపత్రికలో రైతులు, కార్మికుల సమస్యలు బాధలు వివరించేవాడు. భారతదేశంలో కులం గురించిన సిద్ధాంతాన్ని శాస్త్రీయంగా రూపొందించిన తొలి దర్శినికుడు పూలే. దేశమనే దేహానికి శూద్రులు ప్రాణం రక్త నాళాల వంటి వాళ్ళు అని చెప్పాడు. సమాజంలో వెనుకబడిన వర్గాల ప్రజల, మహిళల అభ్యున్నతి కోసం చేసిన కృషికి" మహాత్మా" అనే బిరుదు ఆయనకు ఇచ్చారని తెలిపారు. ఈ కార్యక్రమం నందు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## వంట గ్యాస్ సిలిండర్‌కు వర్ధంతి జరిపిన కాంగ్రెస్ నాయకులు



వేంపల్లె, మేజర్‌న్యూస్: కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం వంట గ్యాస్ పై సిలిండర్‌కు రూ. 50లు పెంచినందుకు నిరసనగా శుక్రవారం వేంపల్లెలో కాంగ్రెస్ నాయకులు వంట గ్యాస్ సిలిండర్‌కు వర్ధంతి జరిపారు. స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో గ్యాస్ సిలిండర్ పై రూ. 50 పెంచి అదనపు భారం వేయడంతో కాంగ్రెస్ నాయకులతో కలిసి పిసిసి అధికార ప్రతినిధి డాక్టర్ తులసిరెడ్డి, పులివెందుల సమన్వయ కర్త మూలం రెడ్డి ధ్రువకుమార్ రెడ్డిలు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వానికి వంట గ్యాస్ ధర పెంచడం పరిపాటి అయిందని చెప్పారు. సిలిండర్ పై ప్రతి సారి మోడీ ప్రభుత్వం రూ 50 పెంచి ప్రజలపై అదనపు భారం వేయడం జరిగిందన్నారు. అచ్చే దిన్ అంటే ధరలు పెంచడమా, సబ్‌కా వికాస్ అంటే ఇదేనా మోడీ అని వారు ప్రశ్నించారు. కాంగ్రెస్ పాలనలో 2014 మేలో వంట గ్యాస్ సిలిండర్ ధర రూ. 410 వుండేదని చెప్పారు. బిజెపి పాలనలో గ్యాస్ ధర రూ. 853 అయ్యిందని చెప్పారు. గృహిణులు వంట గదిలోకి పోవాలన్నా, గ్యాస్ స్టవ్ వెలిగించాలన్నా భయపడి పోతున్నట్లు చెప్పారు. పదేపదే మహిళల కంట కన్నీరు ఒలికించడం ప్రధానికి మంచిది కాదన్నారు. పెంచిన వంట గ్యాస్ ధరను వెంటనే ఉపసంహరించు కోవాలని కేంద్ర ప్రభుత్వానికి వారు డిమాండ్ చేశారు. పెట్రోల్, డీజిల్ ధరలు కూడా దేశంలోని అన్ని రాష్ట్రాల కంటే ఆంధ్రప్రదేశ్ లోనే ఎక్కువగా వుండడం గర్హనీయం అన్నారు. పెట్రోల్ ధరలు లీటరుకు ఆంధ్ర ప్రదేశ్ లో రూ 111, తమిళ నాడు, కర్ణాటకలో రూ 102, డీజల్ ధరలు లీటరుకు ఆంధ్ర ప్రదేశ్ లో రూ 99.61, తమిళ నాడులో రూ 94.2, కర్ణాటకలో రూ 87.89 ఉందని దీనికి కారణం వ్యాట్, అదనపు వ్యాట్, రోడ్డు సెస్ అన్నారు. ఎపిలో వ్యాట్ పెట్రోల్ పై 33 శాతం, డీజిల్ పై 22.25 శాతం ఉండడం దేశంలోనే అత్యధికం అన్నారు. పెట్రోల్, డీజిల్ పై వ్యాట్ తగ్గించాలని, అదనపు వ్యాట్, రోడ్డు సెస్ ఉపసంహరించుకోవాలని తులసి రెడ్డి, ధ్రువకుమార్ రెడ్డిలు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వేంపల్లె, వేముల, చక్రాయపేట మండలాల అధ్యక్షులు రామకృష్ణ, మూలం రెడ్డి రామాంజనేయులురెడ్డి, వెంకటేష్ బాబు, సినియర్ నాయకులు సుబ్రహ్మణ్యం, బద్రినాథ్, ఉత్తన్న, రాజు, అమర్, ఓబులేసుయాదవ్, లింగమయ్య, లక్ష్మిరెడ్డి, మహబూబ్ బాషా పాల్గొన్నారు.

## స్వస్థతగిరిలో తపస్కాలపు ఆరవ సిలువ మార్గం ఘనంగా నిర్వహన



కలసపాడు, మేజర్‌న్యూస్: తపస్కాలకు దీక్షలో ఉన్న క్రైస్తవులు కలసపాడు మండలంలోని చెన్నుపల్లె చెరువు కట్టపై కలసపాడు విచారణ గురువు కొత్తపల్లె జోసెఫ్ మనోహర్ ఆధ్వర్యంలో గత ఆరు శుక్రవారం లలో మొదటి తపస్ కాల కూడికను మహబూబ్నగర్ లో సిలువ మార్గము ఏర్పాటు చేయడమైనదని అదేవిధంగా వరికుంట్ల పలుగురాళ్లపల్లె చెన్నై తాటిచెర్ల మోటు చర్చిలలో కూడికలలో భాగంగా 6 వ శుక్రవారం కలసపాడు విచారణలోని చెన్నుపల్లి గ్రామంలో చెరువు కట్టపై స్వస్థత గిరి ప్రాంతంలో శుక్రవారం విచారణ గురువు జోసెఫ్ మనోహర్ తపస్ కాల పూజ నిర్వహించారు. భక్తులందరూ దేవుని కృపను పొందుటకై భక్తి విశ్వాసములతో దేవుని కొనియాడి దేవుని దీవెనలు అందుకున్నప్పుడే ప్రతి విశ్వాసి శాంతి సంతోషంతో ఆనందంగా కుటుంబ పరంగా సంఘ పరంగా అభివృద్ధి సాధించవచ్చు అని ఆయన పేర్కొన్నారు విచారణ పరిధిలోని విశ్వాసులు ఉపదేశులు పలువురు ప్రజలు పాల్గొన్నారు వచ్చిన. భక్తులందరికీ చెన్ను పల్లె గ్రామ ప్రజలు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

## విద్యార్థుల అభ్యున్నతే మన లక్ష్యం కావాలి

**ఆచార్య అల్లం శ్రీనివాసరావు**



పెండ్లిమర్రి, మేజర్‌న్యూస్: విద్యార్థుల అభ్యున్నతే లక్ష్యంగా మనమంతా పనిచేయాలని యోగి వేమన విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య అల్లం శ్రీనివాస రావు ఆకాంక్షించారు. యోగి వేమన విశ్వవిద్యాలయం నూతన ఉపకులపతి ఆచార్య అల్లం శ్రీనివాసరావు శాఖల వారీగా సమీక్షను రెండో విడత చివరి రోజైన శుక్రవారం కొనసాగించారు. జియాలజీ, బయో టెక్నాలజీ అండ్ బయో ఇన్ఫర్మేటిక్స్, మెటీరియల్ సైన్స్ అండ్ నానో టెక్నాలజీ, ఫిజికల్ ఎడ్యుకేషన్ డిపార్ట్మెంట్ల ను సందర్శించారు. ఆయా శాఖల విభాగాధిపతులు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వారి వారి విభాగాల అభివృద్ధి గురించి ఉపకులపతి ముందు వివరించారు. వైస్ ఛాన్సిలర్ ఆచార్య అల్లం శ్రీనివాసరావు విద్యార్థుల్లో పరిశోధన జిజ్ఞాసను పెంచాలని, పరిశోధన సంస్థల్లో అవకాశాలు పొందేలా వారిని తర్ఫీదు చేయాలని సూచించారు. విద్యార్థులను ప్రత్యక్షంగా వారి అవసరాల గురించి అడిగి తెలుసుకున్నారు. వ్యాయామ విద్య విభాగంలో జిమ్, విద్యార్థులు అందుకున్న బంగారు పతకాలు పరిశీలించారు. విద్యార్థులతో మాట్లాడారు. ఉపకులపతి వెంట ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ ఎస్.రఘునాథ రెడ్డి ఉన్నారు.

## గర్భిణిలు పౌష్టికాహారం తీసుకోవాలి



వేంపల్లె, మేజర్‌న్యూస్: సుఖ ప్రసవం కావడం కోసం గర్భిణిలు పౌష్టికాహారం తీసుకొని జాగ్రత్తలు తీసుకోవాలని హైల్త్ ఎడ్యుకేటర్ షఫీ ఉన్నిసా బేగం పేర్కొన్నారు. శుక్రవారం తాళ్ళపల్లె ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిధిలోని రాజీవ్ కాలనీలోని 8వ గ్రామ సచివాలయంలోని అంగన్వాడీ కేంద్రం పరిధిలో జాతీయ సురక్షిత మాతృత్వం దినోత్సవ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ శిశువును జన్మను ఇస్తూ తల్లి మరణించ రాదని చెప్పారు. తల్లులకు, పుట్టబోయే బిడ్డలకు ఆరోగ్య సంరక్షణ అనేది ఉండాలని చెప్పారు. గర్భం ధరించిన తర్వాత గర్భిణీ స్త్రీలు పలు జాగ్రత్తలను తప్ప కుండా తీసుకోవాలని కోరారు. ప్రధాన మంత్రి మాతృ వందనం ప్రయోజనాలు మొదటి విడత 12 వారాల్లో పేరును నమోదు చేసుకోవాలని సూచించారు. పేరు నమోదు చేసుకున్న తర్వాత చెకప్ చేసుకొన్న వెంటనే రూ 3 వేలు ఇవ్వడం జరుగుతుందని చెప్పారు. 14 వారాల వయస్సు వరకు బిడ్డకు టీకాలు వేసిన తర్వాత రూ 6 వేలు ఇస్తారని చెప్పారు. ఈ కార్యక్రమంలో సిహెచ్‌ఓ వెంకట రత్నం, ఎంఎల్‌హెచ్‌పి ఫక్రుద్దీన్, ఐసిడీఎస్ సూపర్ వైజర్ స్వర్ణలత, సూపర్ వైజర్ వెంకట లక్ష్మీ, అంకయ్య, సిహెచ్‌ఓ బసయ్య, అంగన్వాడీ టీచర్ శైలజా, ఆశాలు పాల్గొన్నారు.

# ఎండిన డొక్కల మడుగు... అడవి జంతువులకు దాహార్తి...!






**కడప ప్రతినిధి - మేజర్‌న్యూస్ :** కడప జిల్లా శేషాచల నల్లమల అటవీ ప్రాంతం గంగనపల్లె రిజర్వ్ ఫారెస్ట్ లోని డొక్కల కొండ క్రింద ఉండే డొక్కల మడుగు ఎప్పుడూ ఎండనిది ఈ ఏడాది ఎండిపోయిందని మైదుకూరు కు చెందిన రచయిత,చరిత్రకారుడు బొమ్మిశెట్టి రమేష్ శుక్రవారం మీడియాకు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డొక్కల మడుగు పురాతన కాలం నుండి అడవి జంతువులకు ప్రాణాధారమని చెప్పారు. ఈ ఏడాది జనవరి నెలలో నీరు పుష్కలంగా, ఫిబ్రవరి మాసంలో నీటిమట్టం తగ్గి, మార్చి 31 నాటికి పూర్తిగా తగ్గి అడవి జంతువులకు దాహార్తి తీర్చుకోవటానికి ఇబ్బంది కరమైన పరిణామం ఏర్పడిందన్నారు. ఈ ఏప్రిల్ మాసం, రానున్న మే మాసంలో అడవి జంతువులు మరింత క్లిష్టమైన పరిస్థితులను ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు. డొక్కల మడుగు వద్దకు ఎక్కువగా ఎలుగుబంట్లు, విశిష్టమైన బంగారు నక్కలు (ఈ ప్రాంతంలోని అరుదైన జాతి), దుప్పులు, కొండ గొర్రెలు, అప్పుడప్పుడు రేస్ కుక్కలు సంచరిస్తూ దాహార్తిని తీర్చుకుంటాయన్నారు. ఈ అటవీ ప్రాంతంలో గతంలో తోడేళ్లు, హైనాలు సంచరిస్తూ ఇక్కడ దాహార్తిని తీర్చుకునేవన్నారు. ఇవి ఇక్కడ అంతరించి పోయాయని అలాంటి పరిస్థితి భవిష్యత్తులో బంగారు నక్కలకు కూడా ఉందని హెచ్చరిస్తున్నారు. ఈ అరుదైన జాతి నీ కాపాడుకోవడానికి ప్రభుత్వం తక్షణ చర్యలు చేపట్టి పర్యావరణాన్ని కాపాడాలని రమేష్ అంటున్నారు.. ప్రస్తుతం అత్యల్పంగా ఉన్న నీరు కలుషితమై జంతువుల దాహార్తికి నోచుకోవడం లేదని వివరించారు. ఈ మడుగులో పూడికతీసి, నీటిమట్టం పెంచి జంతువుల దాహార్తిని తీర్చాలని బొమ్మిశెట్టి కోరుతున్నారు. మడుగు విషయాల గురించి కొలుములపల్లె పంచాయితీ లింగారెడ్డి పల్లెకు చెందిన నాగమల్లారెడ్డి తనకు సమాచారం ఇచ్చారని తెలిపారు.

# రాష్ట్ర ముఖ్యమంత్రికి ఘన స్వాగతం



**కడప, మేజర్‌న్యూస్ :** ఒంటిమిట్ట శ్రీ కోదండ రాముని కళ్యాణ మహోత్సవ కార్యక్రమంలో పాల్గొనేందుకు శుక్రవారం గన్నవరం విమానాశ్రయం నుండి బయలుదేరి కడప విమానాశ్రయానికి సాయంత్రం 5.10 గంటలకు చేరుకున్న రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకు అధికారులు, ప్రజాప్రతినిధులు ఘన స్వాగతం పలికారు. కడప విమానాశ్రయంలో జిల్లా ఇన్చార్జి మంత్రి సవితమ్మ, రోడ్డు, రవాణా శాఖ మంత్రి ఎం. రాంప్రసాద్ రెడ్డి, రాజ్యసభ సభ్యులు సీఎం రమేష్ నాయుడు, జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి, జిల్లా ఎస్పీ ఈజీ అశోక్‌కుమార్‌లు ముఖ్యమంత్రికి పుష్ప గుచ్ఛం అందజేసి స్వాగతం పలికారు. వీరితో పాటు ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి, ప్రొద్దుటూరు ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి, జమ్మలమడుగు ఎమ్మెల్యే సీ. ఆదినారాయణ రెడ్డి, కడప ఎమ్మెల్యే ఆర్. మాధవి, మైదుకూరు ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్, కమలాపురం ఎమ్మెల్యే పుత్తా కృష్ణచైతన్య రెడ్డి, తెలుగుదేశం పార్టీ జిల్లా ప్రెసిడెంట్, పోలిట్ బ్యూరో మెంబర్ ఆర్. శ్రీనివాసుల రెడ్డి, తెలుగుదేశం పార్టీ పులివెందుల ఇంచార్జ్ ఎం. రవీంద్రనాథ్ రెడ్డి, తెలుగుదేశం పార్టీ కడప పార్లమెంట్ ఇంచార్జ్ సీ. భూపేష్ రెడ్డి, తెలుగుదేశం పార్టీ రాజంపేట ఇంచార్జ్ సీ.జగన్మోహన్ రాజు, జమ్మలమడుగు ఆర్డిఓ సాయి శ్రీ, తదితరులు ముఖ్యమంత్రికి స్వాగతం పలికిన వారిలో వున్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి ఆప్యాయంగా అందరిని పేరుపేరున పలకరించారు. అనంతరం ఒంటిమిట్ట శ్రీ కోదండరామ స్వామి కళ్యాణ మహోత్సవంలో పాల్గొనేందుకు సాయంత్రం 5.17 గంటలకు రోడ్డు మార్గాన బయలుదేరి వెళ్లారు.

# ఘనంగా ముగిసిన దస్తగిరి స్వామి ఉరుసు ఉత్సవాలు

## బండలాగుడు పోటీల్లో విజేతగా నిలిచిన చాగం రెడ్డి లింగారెడ్డి ఎద్దులు



**దువ్వూరు, మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని యల్లాలు కొట్టాలు గ్రామంలో గత రెండు రోజుల నుంచిశ్రీ దస్తగిరి స్వామి జెండా పండుగను ఘనంగా నిర్వహించారు. గురువారం గంధంతో ప్రారంభమై పండుగను ప్రారంభించారు. శుక్రవారం బండలా గుడు పోటీలు ఉదయం 10 గంటల నుంచి ప్రారంభించారు. 9 జతల ఎద్దులు బండలాగుడు పోటీలలో పాల్గొన్నట్లు మాజీ సర్పంచ్ నొస్సం పెద్ద దస్తగిరి తెలిపారు. శుక్రవారం ఉదయం గ్రామంలోని ఇంటింటి వద్ద నుంచి జెండాను మేళా తాళాలతో ఊరేగింపుగా దస్తగిరి స్వామి దర్గా వద్దకు వెళ్లారు.వందల మంది భక్తులు వచ్చి స్వామివారిని దర్శించుకున్నారు. ఎద్దుల పందెంలో విజేతగా నిలిచిన వైయస్సార్ జిల్లా మైదుకూరు మండలం పోతిరెడ్డి పల్లె గ్రామానికి చెందిన చాగంరెడ్డి లింగారెడ్డిఎద్దులు విజేతగా నిలిచాయి, వీటికి 40 వేల రూపాయలు బహుమతి అందజేశారు. ద్వితీయ స్థానంలో వైఎస్ఆర్ జిల్లా పెళ్లి మరి మండలం పాత సంగటి పల్లె గ్రామానికి చెందిన కర్నాటి విశ్వనాథ్ రెడ్డి ఎద్దులు వీటకి 30 వేల రూపాయలను బహుమతి అందజేశారు. మూడవ స్థానంలో వైయస్సార్ కడప జిల్లా మైదుకూరు మండలం పోతిరెడ్డి పల్లె గ్రామానికి చెందిన త్యాగం రెడ్డి భాస్కర్ రెడ్డి ఎద్దులు నిలిచాయి వీటికి 20వేల రూపాయలు బహుమతి అందజేశారు. నాలుగో స్థానంలో వైయస్సార్ కడప జిల్లా దువ్వూరు మండలం గుడిపాడు గ్రామానికి చెందిన తుమ్మల నారాయణరెడ్డి ఎద్దులు గెలిచాయి వీటికి పదివేల రూపాయలు బహుమతి అందజేశారు. ఐదో స్థానంలో పొద్దుటూరు మండలం తాలమాపురం గ్రామానికి చెందిన గంగిరెడ్డి ఓబుల్ రెడ్డి ఎద్దులు నిలిచాయి వీటికి ఐదువేల రూపాయలు బహుమతి అందజేశారు. బహుమతులను, గ్రామ కమిటీ పెద్దలు అందజేశారు. రాత్రి మహిళాచే కోలాటం నిర్వహించారు. వచ్చిన భక్తులందరికీ అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. వైఎస్సార్ సీపీ నాయకులు సంఘన లక్ష్మీనారాయణ రెడ్డి, ఇరగంరెడ్డి పద్మనాభ రెడ్డి,నారుపల్లె విజయ భాస్కర్ రెడ్డి, అమ్మిరెడ్డి వెంకట నాగిరెడ్డి, బొమ్ము ఓబుల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. జెండా పండుగ సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా దువ్వూరు ఎస్.ఐ. వినోద్ కుమార్ ఆధ్వర్యంలో గట్టి బందోబస్తు నిర్వహించారు.

# అంకురార్పణతో ప్రారంభమైన రామలింగేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు



**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** స్థానిక రామేశ్వరంలోని శ్రీ రాజరాజేశ్వరి సమేత శ్రీ ముక్తి రామలింగేశ్వర స్వామి దేవస్థానంలో శుక్రవారం స్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాలు ప్రారంభమయ్యాయి. స్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా మొదటి రోజు ఉదయం 7 గంటలకు కలశ స్థాపన, గణపతి పూజ, అనంతరం ప్రసాద వితరణ, సాయంత్రం 4 గంటలకు పుట్ట బంగారం తీసుకొని రావడం, అనంతరం హెూమం, ధ్వజారోహణం నిర్వహించారు. అనంతరం రాత్రి 8 గంటలకు స్వామి అమ్మ వార్ల ఎదురుకోళ్ల ఉత్సవం వైభవంగా నిర్వహించారు. కాగా శనివారం రాత్రి 7 గంటలకు దేవస్థానం నందు శివ పార్వతుల కళ్యాణమహోత్సవము జరుగుతుందని ఆలయ చైర్మన్ తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం కార్యనిర్వహణాధికారి శ్రీధర్, దేవస్థానం పాలకమండలి చైర్మన్ మార్తల రాజారెడ్డి, పాలక మండలి కమిటీ సభ్యులు, ఉత్సవ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# డీలర్లే రేషన్ అమ్ముకుంటున్నారు






**యర్రగుంట్ల, మేజర్‌న్యూస్ :** పట్టణముకు చెందిన డీలర్లు తమ షాపుకు వచ్చిన రేషన్ ను రాత్రిలకు రాత్రిళ్ళు అమ్ముకుంటున్నారని ఎండియు ఆపరేటర్ సులేమాన్ ఆరోపించారు. దీంతో ఆరవ షాపు డీలర్ మాట్లాడుతూ మా షాపుకు సంబంధించిన కార్డుదారులకు పంపిణీ చేస్తున్నామని తెలిపారు. కొందరు డీలర్లే రేషన్ బస్తాలను బయటకి అమ్ముకుంటున్నారని స్వయంగా ఆపరేటర్లు డీలర్ వద్ద నుంచి బియ్యం బస్తాలను కొన్నట్లు ఆపరేటరు బహిర్గతం చేశారు. దీంతో అక్కడికి వచ్చిన కొందరు డీలర్లు ఆగ్రహ వేషాలతో ఊగిపోయారు. మేముఎక్కడ అమ్ముకున్నామంటూ చూపించాలని ఆపరేటర్ సులేమాన్ పై ఆగ్రహించారు. నేను చెప్పింది తప్పు అయితే నా ఎండియు వాహనమును కాల్చివేస్తానని సవాలు విసిరారు. కొందరు కూటమి నాయకులు కలగజేసుకుని సమస్యను సర్దమనుగు చేశారు.8 నెలలుగా ఇదే తంతు ప్రభుత్వం ఏర్పడినప్పటి నుంచి సక్రమంగా రేషన్ పంపిణీ చేయకపోవడం చాలా దారుణమని ప్రతినెల రేషన్ కోసం కార్డుదారులు ఆందోళన చేయాల్సిన దుస్థితి ఇక్కడ నెలకొందని కార్డుదారులు వాపోయారు. డీలర్లు అమ్ముకుంటున్నారా ఆపరేటర్లు అమ్ముకుంటున్నారా అనేదానిపై అధికారులు విచారణ చేయకపోవడం ప్రజలకు శాపంగా మారిందని అన్నారు. గత ఐదేళ్లలో ఎన్నడూ మైనారిటీ ముస్లిం మహిళలు రేషన్ కోసం రోడ్డు పైకి వచ్చిన దాఖలాలు లేవన్నారు. తొమ్మిదవ షాపు డీలరు ఉన్నాడా లేదా అని అతను బాధ్యతారహితంగా వ్యవహరిస్తున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారని అన్నారు. రెవెన్యూ అధికారుల నిర్లక్ష్యంగా ఉండటం వలన డీలర్లు, ఆపరే టర్లు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారని కార్డుదారులు పేర్కొన్నారు.

# ఇంపాక్ట్ ఇంటర్నేషనల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో షాకీర్‌కు అవార్డు




**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** ఇంపాక్ట్ ఇంటర్నేషనల్ ఫౌండేషన్ సోమలరాజు వారి ఆధ్వర్యంలో షేక్ షాకీర్ హుస్సేన్ కు ఏపీజే అబ్దుల్ కలాం నేషనల్ బెస్ట్ సర్వీస్ అవార్డు శుక్రవారం అందించారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ మదర్ థెరిస్సా దివ్యాంగుల సేవా సమితి రాష్ట్ర అధ్యక్షుడు షాకీర్ హుస్సేన్ మాట్లాడుతూ ఏపీజే అబ్దుల్ కలాం నేషనల్ బెస్ట్ సర్వీస్ తమ సేవలను గుర్తించి చిత్తూర్ లో ఈ అవార్డు అందజేశారని తెలిపారు.

## తెలుగు వెలుగు సంస్థచే జింకా కు సన్మానం



అనంతపురం చెందిన తెలుగు వెలుగు సాహిత్య సాంస్కృతిక సేవ సంస్థ అధ్యక్షుడు టీ.వి. రెడ్డి ఆధ్వర్యంలో ప్రముఖ కవి జింకా సుబ్రహ్మణ్యంను ఘనంగా సమర్పించారు. గురువారం సాయంత్రం గాంధీ పార్కులో సాహితీ మిత్రులు సన్మానించారు. జింకా సుబ్రహ్మణ్యం నాలుగు దశాబ్దాలుగా చేసిన సేవలను రాష్ట్ర ప్రభుత్వం గుర్తించి ఈ అవార్డు ఇవ్వడం అభినందనీయమని ఇటువంటి అవార్డులు ఎన్నో సుబ్రమణ్యంను వర్ధించాలని కోరారు. ఈ సమావేశంలో సాధు గోపాలకృష్ణ కొత్తపల్లి శీను, కాశీవరపు వెంకటసుబ్బయ్య, కొత్తపల్లి శీను, సుబ్రమణ్యం, కాలే దేవానంద, గంగాధర్ రామారావు, జింకా మార్కండేయ తదితరులు పాల్గొన్నారు.

# మహాత్మా జ్యోతి రావ్ పూలే 198వ జయంతి

## ఘన నివాళులు అర్పించిన వైసిపి నాయకులు



పులివెందుల మేజర్ న్యూస్ మహాత్మా జ్యోతిరావ్‌పూలే 198వ జయంతి సందర్భం గా స్థానిక జగన్ సార్ క్యాంపు కార్యాలయం నందు శుక్రవారం మహాత్మా జ్యోతి రావ్ పూలే చిత్రపటానికి పులివెందుల మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్ పులివెందుల పట్టణ వైకాపా కన్వీనర్ హాల్ గంగాధర్ రెడ్డి, ఆధ్వర్యంలో పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వైసిపి ప్రముఖులు మాట్లాడుతూ బడుగు, బలహీనవర్గాల అభ్యున్నతికి విశేష కృషిచేసిన మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా ఆ మహనీయుని స్మృతికి ఘన నివాళులు అర్పించడం జరుగుతుందని అంటరానితనం, కుల వివక్ష నిర్మూలన కోసం పూలే అలుపెరుగని పోరాటం చేశారు. స్త్రీ విద్య కోసం పోరాడిన గొప్ప సంస్కర్త జ్యోతిరావు పూలే. సమసమాజ నిర్మాణంలో కీలక పాత్ర పోషించారు. మహాత్మ జ్యోతిరావు పూలే జీవితం ప్రతిఒక్కరికి స్ఫూర్తిదాయకం. పూలే ఆశయ సాధనకు పునరంకితం కావడమే మనం అర్పించే ఘన నివాళి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ పార్లపల్లి కిషోర్, కౌన్సిలర్ కాంతమ్మ, కౌన్సిలర్ రాజేశ్వరి, ఖాదర్ కో ఆప్షన్ చంద్రమౌళి, జెసిఎస్ ఇంచార్జ్ చంద్రమౌళి, అంకాలమ్మ దేవస్థానం చైర్మన్ బ్యాటరీ ప్రసాద్, వైసిపి నాయకులు అంబకపల్లి నారాయణస్వామి, రాము, ,శ్రీరాములు, టి భాష,ఓ రసూల్, కోడిగుడ్ల సంపత్, కనక, నర్సారెడ్డి, రమేష్, సూరి, మస్తాన్ ఇతర వైకాపా నాయకులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# విశ్వహిందూ పరిషత్ నూతన కార్యవర్గం



బద్వేల్ టౌన్ మేజర్ న్యూస్ స్థానిక బద్వేల్ పట్టణంలో శు క్రవారం బద్వేలు గోపవరం మండలాలకు విశ్వహిందూ పరిషత్ నూతన కార్యవర్గం శ్రీ సరస్వతి శిశు మందిరం నందు ఎన్నుకోవడం జరిగింది ఈ కార్యక్రమం బద్వేలు ఖండ ఆర్ఎస్ఎస్ సంఘచాలక్ సి రామకోటి రాజు అధ్యక్షతన విశ్వహిందూ పరిషత్ కడప జిల్లా ఉపాధ్య క్షులు కొండపల్లి వెంకటసుభాష్ కుమార్ ముఖ్యఅతిథిగా పాల్గొని నిర్వహించారు రామకోటి రాజు మాట్లాడుతూ హిందూ ధర్మం హిందు వుల సంఖ్య రోజురోజుకు బలహీనపడుచున్నదని హిందూ ధర్మం కాపాడుకోవలసిన బాధ్యత ప్రతి హిందువు పై ఉన్నదని హిందూ ధర్మం పై ప్రభుత్వం ఏమాత్రం శ్రద్ధ చూపడం లేదని హిందూ దేవాలయాలపై ప్రభుత్వం పెత్తనం చేస్తూ ఆదాయాన్ని ఇష్టమొచ్చిన రీతిలో ఖర్చు పెడుతూ హిందూ ధర్మానికి తీరని ద్రోహం చేస్తున్నదని, ప్రభుత్వం పేదలకు సహాయం చేయాలి అలాగే దేశాన్ని అభివృద్ధి చేయాలి తప్ప మతపరమైన విషయాలలో జోక్యం చేసుకోవడం తగదని, ఏ మతం వారైనా తమ శక్తి మేరకు దేవాలయం, మసీదు చర్చి నిర్మించుకోగల రని, ఆరాధన చేసుకుంటారని, మతాన్ని అభివృద్ధి చేసుకుంటారని ఇందులో ప్రభుత్వం జోక్యం చేసుకోవలసిన అవసరం లేదని వారు విమర్శించారు. ముఖ్య అతిథి విశ్వహిందూ పరిషత్ కడప జిల్లా ఉపా ధ్యక్షుడు కొండపల్లి వెంకట సుభాష్ కుమార్ మాట్లాడుతూ హరిజన వాడలలో మతమార్పిడి ఎక్కువగా జరుగుచున్నదని దేవాలయాలపై వచ్చే మొత్తం ఆదాయం హరిజనవాడలలో దేవాలయాలు నిర్మించుటకు మాత్రమే ఖర్చు పెట్టాలని మరి ఏ ఇతర కార్యక్రమాలకు ఖర్చు పెట్టకూడదు అని ప్రభుత్వానికి హెచ్చరిక చేశారు. విశ్వహిందూ పరిషత్ బద్వేలు మండలం అధ్యక్షుడుగా పెరుగు వెంకటయ్య ఉపా ధ్యక్షులుగా పెద్ది సుధాకర్, గంగన్నపల్లి మురళి కార్యదర్శిగా బాలరాజు సుబ్బరాజు కోశాధికారిగా బాషికాల శ్రీనివాసులు బజ రంగ్ దళ్ ప్రముఖ్‌గా ఉలవకట్ల వెంకటేష్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. గోపవరం మండల అధ్యక్షులుగా పత్తిపాటి నరసింహులు ఉపాధ్య క్షులుగా పోకూరి తిరుపాలయ్య, గోపవరం శ్రీనివాసులు కార్యదర్శిగా పిట్ట వేణు యాదవ్ సహకార్యదర్శిగా మోడెం రాజేష్ కోశాధికారిగా చెప్పలి మధు బాబు బజరంగ్‌దళ్ ప్రముఖ్‌గా సురేష్‌రాజు ఏకగ్రీవంగా ఎన్నిక య్యారు. కార్యక్రమంలో భారతీయ జనతాపార్టీ సీనియర్ నాయకులు కుప్పాల నరసింహులు బద్వేల్ పట్టణ అధ్యక్షులు ధర్మిశెట్టి వెంకట సుబ్బయ్య కార్యదర్శి ముఖం శ్రీనివాసులు కోశాధికారి తులసి వెంకట శివానంద బిజెపి కార్యకర్తలు కార్యకర్తలు హిందూబంధువులు పాల్గొన్నారు.

# సమాజ మార్పునకు శ్రమించిన విప్లవకారుడు జ్యోతిరావు పూలే



బద్వేల్ మేజర్ న్యూస్.. బడుగు, బలహీన వర్గాల ఆశా జ్యోతి మహాత్మ జ్యోతి రావు పూలే 198వ జయంతి సందర్భంగా ప్రజా సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో బద్వేల్ పట్టణంలో ని సిద్ధవటం రోడ్డులోఉన్న మహాత్మ జ్యోతిరావు పూలే విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ప్రజా సంఘాల ఐక్య వేదిక పట్టణ నాయ కులు కె.నాగేంద్రబాబు మాట్లాడుతూ మహాత్మ జ్యోతిరావు వివక్షపై బడుగు, బలహీన వర్గాల హక్కుల కోసం అనేక పోరాటాలు చేశారని, జీవితమంతా సమానత్వం కోసం పోరాడిన వ్యక్తి అని, కుతం త్రాలు తెలియని సామాజిక విప్లవ నేతని, తన సతీమణి సావిత్రిబాయి పూలేతో కలసి తొలి బాలిక పాఠశాలను స్థాపించి మహిళలకు విద్యార్హత ఉన్నదని ధైర్యవం తమైన సందేశాన్ని ఇచ్చిన స్ఫూర్తి ప్రధాతని, వితంతు పునర్వివాహాన్ని ప్రోత్సహిం చారని, అంట రానితనం, కుల వ్యవస్థ నిర్మూలన కోసం పాటుపడిన మహనీయులని, బ్రాహ్మణాధి పత్యాన్ని వ్యతిరేకించ వలసిందిగా సామాన్యుల్ని ప్రోత్సహించిన మహోన్నత వ్యక్తి జ్యోతిరావు పూలే కొని యాడారు. నేటి యువత, విద్యార్థులు ఆయన జీవితాన్ని ఆదర్శంగా తీసుకొని ముందుకెళ్లాలని కోరారు. కార్యక్రమంలో సిఐటియు జిల్లా కార్యదర్శి కె.శ్రీనివాసులు, పట్టణ నాయకులు నాగార్జున, బాబయ్య, డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ముడియం చిన్ని, పట్టణ అధ్యక్ష-కార్య దర్శులు షేక్ మస్తాన్ షరీఫ్, షేక్ ఆదిల్‌రజక వృత్తిదారుల సంఘం పట్టణ నాయకులు చెప్పలి సుబ్బరాయుడు, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

# బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన మహనీయుడు జ్యోతిరావు పూలే

పులివెందుల రూరల్ మేజర్ న్యూస్ పులివెందుల పట్టణంలోని గాంధీ సర్కిల్ కూడలిలో జ్యోతిరావు పూలే198వ జయంతి సందర్భంగా పూలే విగ్రహానికి కోలా ప్రసాద ఆధ్వ ర్యంలో ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూమహాత్మ జ్యోతిరావు పూలే అంటరానితనం, కులవ్యవస్థ నిర్మూలనతో పాటు మహిళోద్ధరణకు కృషి చేసాడు అన్నారు. 1873 సెప్టెంబరు 24న, పూలే తన అను చరులతో కలిసి, దిగువ కులాల ప్రజలకు సమాన హక్కులను పొందటానికి సత్యశోధక్ చేసాడు అన్నారు. ఈ సంఘంలో అన్ని మతాలు కులాలు (సొసైటీ ఆఫ్ సీకర్స్ ఆఫ్ ట్రూత్)ను ఏర్పాటు చేశాడని అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం పనిచేసిన ఈ సంఘంలో అన్ని మతాలు, కులాల ప్రజలు కూడా చేరవచ్చు అన్నారు. లాగ్రేంజ్‌లోని సామాజిక సంస్కరణ ఉద్యమంలో పులే ఒక ముఖ్యమైన వ్యక్తిగా పరిగణించబడ్డాడు అని ఆయన అన్నారు. అతను, అతని భార్య సావిత్రి బాయి పూలే భారతదేశంలో మహిళా విద్యకు మార్గదర్శకులని ఆయన అభిప్రాయ పడ్డారు. అతను మహిళలకు, తక్కువ కుల ప్రజలకు విద్యను అందించే ప్రయత్నాలకు ప్రసిద్ధి చెందాడని పూలే బాలికల కోసం మొట్ట మొదటి పాఠశాలను 1848లో పూణేలో ప్రారంభించి మహిళల ఎదుగుదలకు కృషి చేశారని ఆయన తెలియజేశారు. పూలే వితంతువుల కోసం ఒక గృహాన్ని కూడా స్థాపించాడని భారతదేశ బాలికల కోసం ఒక పాఠశాల ప్రారంభించిన మొట్ట మొదటి స్థానిక భారతీయులలో మహాత్మ జ్యోతిరావు సావిత్రిబాయి పూలే అని ఆయన అభిప్రాయ పడ్డారు. వెనుకబడిన అణగారిన వర్గాల మహిళల కోసం పూలే చేసిన కృషి వెలకట్టలేనిదని యువతి యువకులు పూలే ఆశయ అడుగుజాడల్లో నడవాలని ఆయన తెలిపారు. కార్యక్రమం లో అంబేద్కర్ కమిటీ సభ్యులు, అశోక్, గంగయ్య, మనోహర్, మాణిక్యరావు, రవి, శ్యామ్, రాజేష్, విలియం, కోలా ప్రసాద్ యువసేన సభ్యులు పాల్గొన్నారు.

# నిత్యావసర వస్తువులు వితరణ




లింగాల మేజర్ న్యూస్ లింగాల మండలం ఇప్పట్ల గ్రామ సమీపంలోని లీలావతి చారిటబుల్ ట్రస్ట్ వృద్ధాశ్రమానికితుమ్మలపల్లె యురేనియం కార్పొరేషన్ ఎస్ఎంఎస్ కంపెనీ తరపున సీవీవో ఖలీల్ సౌదాగర్ , డిజిఎంహెచ్ ఆర్ ఆకుల సురేష్ బాబులు లీలావతి వృద్ధుల ఆశ్రమానికి కావలసిన ముడిసరుకులు, ఆహార ధాన్యాలు, మంచాలు, బీరువాలు, నిత్యావసర వస్తువులు మొదలగు వాటిని సుమారు లక్ష రూపాయలు విలువ చేసే సామాగ్రిని శుక్రవారం ఆశ్రమానికి అంద జేశారు. ఈ సందర్భంగా ఖలీల్ సౌదాగర్ మాట్లాడుతూ ఎస్ఎంఎస్ కంపెనీ పేదలకు సాయం చేయడానికి ముందుంటుందన్నారు. ఈ సందర్భంగా ఆశ్రమ యజమాని కిరణ్‌కుమార్ రెడ్డి, కేర్ టేకర్ రసూల్ ఎస్ఎంఎస్ కంపెనీ యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలిపారు.

# బడి ఈడు పిల్లలను ప్రభుత్వ బడిలోనే చేర్పిద్దాం - యుటియఫ్ పిలుపు




చెన్నూరు మేజర్ న్యూస్: బడి ఈడు పిల్లలను ప్రభుత్వ బడిలో చేర్పించి ప్రభుత్వ విద్యారంగాన్ని బలోపేతం చేద్దామని యుటి ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి బి.లక్ష్మీరాజా,జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు రత్నకుమారి పిలుపునిచ్చారు. చెన్నూరు జిల్లా పరిషత్ బాలికల పాఠశాలలో ప్రభుత్వ బడిలోనే విద్యార్థులను చేర్పిద్దాం అనే కరపత్రాన్ని ఆవిష్కరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అమ్మ ఆప్యాయత, మానవత్వపు పరిమళం, ఎదుటివారు కష్టాల్లో వుంటే సహాయపడటం,జట్టు తత్వం, ఎలాంటి పరిస్థితులునైనా ఎదుర్కొనే ధైర్యం,ఎదుటివారితో గౌరవంగా మెలగడం, సమాజంలో ఎలా జీవించాలో నేర్పించడం,నైతిక విలువలు, సమాజం పట్ల బాధ్యత కలిగి ఉండాలనే స్పృహ ప్రభుత్వ బడి నేర్పిస్తుందని తెలిపారు. ప్రపంచీ కరణ ప్రభావం అన్ని రంగాలతో బాటు విద్యారంగం మీద కూడా పడిందని విద్యారంగ బాధ్యతల నుండి ప్రభుత్వం క్రమంగా తప్పుకుం టోందని చదువు సరుకుగా మారి లాభాలు అర్జించే సాధన మైందని వారు పేర్కొన్నారు.ప్రభుత్వ బడిలోనే విద్యార్థి సర్వతో ముఖాభివృద్ధి సాధిస్తారన్నారు.కార్పొరేట్ శక్తుల అనుకూల విధానాలు అమలు చేయ డమే తమ ప్రధాన కర్తవ్యంగా ప్రభుత్వాలు ప్రణాళికలు రూపొందిస్తు న్నాయని అందుకు అనుగుణంగా పాఠశాలల విలీనం, ఉపాధ్యాయుల సంఖ్య కుదింపు చేపడుతున్నాయని ఆరోపించారు. ప్రపంచ బ్యాంకు షరతులకు సంస్కరణల పేరుతో 3,4,5 తరగతుల విలీనం,ఒకే మీడియంగా ఇంగ్లీషు మాధ్యమం,విద్యాహక్కు చట్టాన్ని అడ్డుపెట్టుకుని చేసిన సర్దుబాటు కారణాలు ఈ సంస్కరణల ఫలితంగా ఉపాధ్యా యులు మిగులుగా మారుతున్నారని పేర్కొన్నారు. సామాజిక స్పృహ కలిగిన సంఘంగా, హక్కుల కోసం పోరాడుతూనే బాధ్యతలను నిర్వర్తించడం కోసం శక్తివంచన లేకుండా కృషి చేస్తున్నదన్నారు. పాల కుల విధానాల ఫలితంగా ప్రభుత్వ ఊరి బడికి ముప్పు వచ్చిందని బడిలో చేరే పిల్లల సంఖ్య క్రమేపి తగ్గుతోందని వారు ఆరోపించారు. విద్యార్థుల తల్లిదండ్రులు సైతం ప్రభుత్వ బడిని కాపాడుకోవడంలో తమ వంతు పాత్ర పోషించాలని కోరారు. కార్యక్రమంలో మండల గౌరవాధ్యక్షుడు శ్రీనివాసులు, ప్రధాన కార్యదర్శి వీరనారాయణ, వీర శేఖర్ లక్ష్మయ్య,వెంకటప్రసాద్ పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# నూతన గృహప్రవేశానికి హాజరైన మాజీ ఎమ్మెల్యే శెట్టిపల్లె రఘురామిరెడ్డి

దువ్వూరు, మేజర్ న్యూస్ : నూతన గృహప్రవేశంలో పాల్గొన్న మైదుకూరు మాజీ శాసన సభ్యులు, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర క్రమశిక్షణ కమిటీ చైర్మన్ శెట్టిపల్లె రఘురామి రెడ్డి, ఎంపీపీ కానాల జయచంద్రారెడ్డి హాజరయ్యారు. శుక్రవారం మండల పరిధిలోని ఏకోపల్లె గ్రామానికి చెందిన కీర్తిశేషులు కూరగాయల వ్యాపారి గవ్వల వెంకటసుబ్బయ్య కుమారులు నాగేంద్ర, చైతన్య, విజయ్‌కుమార్ నూతనంగా గృహంలో నిర్మించుకున్నారు.నూతన గృహ ప్రవేశం ఆహ్వానం మేరకు మాజీ ఎమ్మెల్యే శెట్టిపల్లె రఘురామిరెడ్డి వారి ఇంటికి రావడం జరి గింది. అనంతరం వెంకటసుబ్బయ్య కుటుంబ సభ్యులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో మండల వైసీపీ నాయకులు రమణయ్య నాయుడు, చిరాకి మహబూబ్ బాషా, పార్టీ కార్యకర్తలు, నాయుకులు పాల్గొన్నారు

# ఘనంగా మహాత్మ జ్యోతిరావు పూలే 198వ జయంతి వేడుకలు



జమ్మలమడుగు మేజర్ న్యూస్: బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి స్త్రీ జనోద్ధారకుడు మహాత్మ జ్యోతిరావు పూలే 198వ జయంతిని పురస్కరించుకుని భారతీయ జనతాపార్టీ యస్సి మోర్చా స్టేట్ మీడియా మాజి కన్వీనర్ మేకల ఆంజనేయులు యంఆర్ పీయస్.రాష్ట్ర నాయకులు జంగాల మునిస్వామి ఆధ్వర్యంలో స్థానిక జమ్మలమడుగు పట్టణంలోని యస్సి కాలనిలో పూలేగారి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు.అనంతరం బీజేపీ నాయకులు మేకల ఆంజనేయులు మాట్లాడుతూ మహాత్మ జ్యోతిరావు పూలే అంటరానితనం,కులవ్యవస్థ నిర్మూలనతో పాటు మహిళోద్ధరణకు కృషి చేశారని ముఖ్యంగా 1873సెప్టెంబరు 24న పూలే సత్యశోధక్ సమాజ్ ఏర్పాటు చేసి మహిళా విద్యకు, అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం ఆయన భార్య సావిత్రిబాయి పూలేతో కలసి ఎంతొపాటు పడ్డారని తెలిపారు.మహిళలు మరియు బాలికల కోసం 1848లో పూణేలో మొట్ట మొదటిసారి ఒకపాఠశాల ప్రారంభించిన వారు మహాత్మ జ్యోతిరావు పూలే అని తెలిపారు.జంగాల మునిస్వామి మాట్లాడుతూ వెనుకబడిన అణగారిన వర్గాల మహిళల కోసం వీరు చేసిన కృషి వెలకట్టలేనిదని ప్రతి ఒక్కరు వీరి అడుగుజాడల్లో నడవాలని తెలి పారు కార్యక్రమంలో యం.ఆర్.పీ.యస్ జిల్లా నాయకులు కోట సుబ్బయ్య, ఏ.పీ.యమ్.ఆర్పీ.యస్ జమ్మలమడుగు నియోజకవర్గ ఇంచార్జ్ పొన్నంపల్లె తప్పేట ఓబులేసు,సీనియర్ నాయకులు రాజ శేఖర్, ఓబన్న, మహిళా నాయకురాళ్లు ఓబులమ్మ,బాలమేరీ పాల్గొన్నారు.

# బడుగు బలహీన వర్గాల ఆశ జ్యోతి మహాత్మ జ్యోతిరావు పూలే



జమ్మలమడుగు మేజర్ న్యూస్: బడుగు,బలహీన వర్గాల అభ్యున్నతి కోసం కృషి చేసిన సామాజిక దార్శనికుడు మహాత్మా జ్యోతిరావు పూలే అని ఆర్ఎస్ఓ రాష్ట్ర కార్యదర్శి లింగమయ్య అన్నారు. స్థానిక జమ్మలమడుగు పట్టణంలోని ముద్ద నూరు రోడ్డు నందు జ్యోతిరావు పూలే 198 వ జయంతి సందర్భంగా ఆయనకు పులా మాల వేసి నివాళి అర్పించారు.ఈ సంద ర్భంగా వారు మాట్లాడుతూ సమాజంలో అణగారిన వర్గాల అభ్యున్నతి వారి విద్యాభివృద్ధి కోసం కృషి చేసిన గొప్ప సంఘసంస్కర్త, మానవతావాది అంటూ పూలే సేవలను గుర్తు చేసుకున్నారు. కుల,లింగ వివక్షతకు తావు లేకుండా అన్ని వర్గాలకు విద్య అందాలని,విద్య ద్వారానే బలహీన వర్గాలు సామాజికంగా ఆర్థికంగా అభివృద్ధి చెందుతాయని పూలే భావించారన్నారు. అంటరాని తనం, బాల్య వివాహాలకు వ్యతిరేకంగా పోరాడిన గొప్పవ్యక్తి పూలే అన్నారు.మహిళలు చదువు కుంటేనే అసమానతలు తొలగిపోతాయని భావించి మొదట తన భార్య సావిత్రీబాయిని విద్యా వంతురాలిని చేసిన గొప్ప ఆచరణవాది అని కొనియాడారు. సమాజ పునర్నిర్మాణానికి పూలే చేసిన కృషి చిరస్మరణీయమన్నారు. కార్యక్రమంలో శశి, నాయక్ తేజ పాల్గొన్నారు.

# మహిళల అభ్యున్నతికి పూలే విశేష కృషి




ప్రొద్దుటూరు, మేజర్ న్యూస్: మహిళల అభ్యున్నతికి పూలే విశేష కృషి చేశారని రాయలసీమ స్టూడెంట్స్ ఆర్గనైజేషన్ రాష్ట్ర అధ్య క్షులు జగన్, ఏపీ ఎమ్మార్పీఎస్ కడప ఇంచార్జ్ గడ్డం నరసింహ ప్రోగ్రెసివ్ స్టూడెంట్ యూత్ ఫెడరేషన్ రాష్ట్ర కన్వీనర్ కత్తి ఓబులేసు అన్నారు. శుక్రవారం పట్టణంలో ఆర్టీసీ బస్టాండ్ దగ్గర ఉన్న మహాత్మ జ్యోతిరావు పూలే విగ్రహానికి విద్యార్థి యువజన ప్రజా సంఘాల ఆధ్వ ర్యంలో 198వ జయంతి సందర్భంగా పూలే విగ్రహానికి పూల మాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహాత్మ జ్యోతిరావు పూలే అంటరానితనం, కులవ్యవస్థ నిర్మూలనతో పాటు మహిళోద్ధరణకు కృషి చేసాడు. 1873 సెప్టెంబరు 24న, పూలే తన అనుచరులతో కలిసి, దిగువ కులాల ప్రజలకు సమాన హక్కులను పొందటానికి, సంఘంలో అన్ని మతాలు కులాలు (సొసైటీ ఆఫ్ సీకర్స్ ఆఫ్ ట్రూత్) ను ఏర్పాటు చేశాడని అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం పనిచేసిన ఈ సంఘంలో అన్ని మతాలు, కులాల ప్రజలు కూడా చేరవచ్చు. వితంతువుల కోసం ఒక గృహాన్ని కూడా స్థాపించాడని భారత దేశ బాలికల కోసం ఒక పాఠశాల ప్రారంభించిన మొట్టమొదటి స్థానిక భారతీయులలో మహాత్మ జ్యోతిరావు సావిత్రిబాయి పూలే అని వారు అభిప్రాయ పడ్డారు, వెనుకబడిన అణగారిన వర్గాల మహిళల కోసం వీరు చేసిన కృషి వెలకట్టలేనిదని యువతి యువకులు వీరి ఆశయ అడుగుజాడల్లో నడవాలని తెలియజేస్తు న్నాం. కార్యక్రమంలో బయన్న, దాసు, శ్రావణ్ పాల్గొన్నారు.

## కులవివక్ష నిర్మూలనకు పోరాడిన పూలే

ప్రొద్దుటూరు, మేజర్ న్యూస్: జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో మహాత్మ జ్యోతిరావు పూలే 198 వ జయంతి వేడుకలు స్థానిక పూలే సర్కిల్ దగ్గర నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘ నాయకులు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెంకట కృష్ణయ్య యాదవ్, గౌరవ సలహాదారులు నాగమళ్ళ శంకర్, జిల్లా ఉపాధ్యక్షులు దేవానంద్, లక్ష్మీనారాయణ, నాగమల్ల విశ్వప్రసాద్, లెక్చరర్ వెంకట రాముడు ప్రసంగిస్తూ బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం తమ జీవితాలను త్యాగం చేసిన మహనీయులు పూలే దంపతులని కొనియాడారు. కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం నాయకులు మేకల సుబ్బ రామయ్య యాదవ్, సుబ్బరాజు, ప్రతాప్, దొంతు రామయ్య గౌడ్, భాస్కర్‌గౌడ్, సంగటి రవీంద్ర యాదవ్, పెద్దన్న యాదవ్, సారుకోళ్ల వెంకటరమణ యాదవ్ ఇల్లూరు ఓబులేసు పాల్గొన్నారు.

# గొప్ప సామాజిక సంస్కర్త జ్యోతీ రావు పూలే

## జనసేన పార్టీ నేత డా దాసరి రవిశంకర్



వేంపల్లె, మేజర్ న్యూస్: గొప్ప సామాజిక సంస్కర్త జ్యోతీ రావు పూలే అని జనసేన పార్టీ పులివెందుల నియోజకవర్గ సీనియర్ నేత డా దాసరి రవిశంకర్ అన్నారు.శుక్రవారం జ్యోతీరావు పూలే జయంతి సందర్భంగా పట్టణంలోని తన కార్యాలయం లో పూలే చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు ఈ సందర్భంగా రవిశంకర్ మాట్లాడుతూ భరత మాత ముద్దు బిడ్డ బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి పూలే అని కొనియాడారు,అంటరాని తనాన్ని రూపు మాపేందుకు కృషి చేసిన మహనీయుడని చెప్పారు.మహిళా విద్యాభివృద్ధికి మార్గదర్శిగా నిత్య స్ఫూర్తి ప్రదాత అని చెప్పారు.స్వాతంత్ర్యానికి పూర్వమే వర్ణ వివక్ష కు ఎదురొడ్డి పోరాడిన ధైర్య శాలి వెనుక బడిన కులాలకు అండగా నిలిచి వారిలో చైతన్యం నింపిన సంస్కర్త పూలే జయంతి సందర్భంగా ఆ మహాశయుని స్మృతికి నివాళి అర్పించడం ఎంతో గర్వంగా ఉందని దాసరి రవిశంకర్ తెలిపారు.ఈ కార్యక్రమం లో జనసేన పార్టీ కార్యకర్తలు చెన్న క్రిష్ణా రెడ్డి, వెంకట రమణ, నారాయణ, లక్ష్మీ నారాయణ రెడ్డి, రమేష్ రెడ్డి,ఆది మాజీ జడ్ పి టి సి జయచంద్ర, గంగులయ్య తదితరులు పాల్గొన్నారు

# సంక్రమణ ఆ సంక్రమణ వ్యాధులు పట్ల సర్వే చేయాలి

## హెల్త్ ఎడ్యుకేటర్ బి.వెంగయ్య



బద్వేల్ రూరల్ మేజర్ న్యూస్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం తొట్టి గారి పల్లె. పరిధి లోని బద్వేల్ మండలం అనంతరాజపురం ఆయుష్మాన్ ఆరోగ్యం మందిరం నందు శుక్రవారం ప్రధానమంత్రి జనని యోజన మరియు సంక్రమణ అసంక్రమణ వ్యాధులు పట్ల సర్వే రాష్ట్రీయ బాలుర సురక్ష కార్యక్రమము, ఫ్రైడే డ్రై డే పర్యవేక్షించడమైనది, ఈ కార్యక్రమంలో హెల్త్ ఎడ్యు కేటర్ బి. వెంగయ్య మాట్లాడుతూ 18 సంవత్సరాల పైబడిన ప్రతి వ్యక్తికి సంక్రమణ అసం క్రమణ వ్యాధులకు పరీక్షలు జరిపి అనారోగ్య అనగా బీపీ,షుగర్,క్యాన్సర్ సంబంధించిన లక్షణాలు ఉన్నట్లయితే పై అధికారులకు తెలియజేసి సరైన సమయంలో వైద్యము అందించ వలసిన ఆవశ్యకత ఉన్నదని ఆయన పేర్కొన్నారు. పాఠశాలలోని విద్యార్థిని విద్యార్థులందరికీ కూడా స్క్రీనింగ్ జరిపించి ఏదైనా అనారోగ్య రీత్యా బాధపడుతూ ఉంటే వారిని పై ఆస్పత్రులకు తెలియజేయ జేసి వైద్యం ఇప్పించవలసిన ఆవశ్యకతగా ఉన్నది, లార్వాను ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకొని దోమల ద్వారా వచ్చు అంటువ్యాధులు అయినటువంటి డెంగ్యూ మలేరియా చికెన్ గున్యా జ్వరాలను నివారించవలసిన ఆవశ్యకత ఉన్నదని పేర్కొనడమై నది. కార్యక్రమములన్నిటిని ఆరోగ్య విద్య ద్వారా ప్రజలకు అవగాహన కల్పించడం అయినది, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ శిరీష ఏఎన్ఎం శ్రీవాణి ఆశకార్యకర్తలు పాల్గన్నారు.

# చింతల జూటూరు గ్రామం నందు పోషణ పక్వాడ కార్యక్రమం



వేముల మేజర్ న్యూస్::ు- వేముల మండలంలోని స్థానిక చింతల జూటూరు గ్రామం నందు శుక్రవారం ఉదయం సిడిపిఓ. సునీత,చింతల జూటూరు గ్రామ సర్పంచ్ రామాంజనేయ రెడ్డి ఆధ్వ ర్యంలో పోషణ పక్వాడ కార్యక్రమంను నిర్వహించారు. ఈ కార్యక్రమం లో వారు గర్భవతులకు, బాలింతలకు, కిషోరబాలికలను, తల్లులు గ్రామ పెద్దలను సమావేశపరచి వెయ్యి రోజుల ప్రణాళిక తల్లి- బిడ్డ సంరక్షణ గురించి తెలియజేయడం జరిగినది.అలాగే పోషకఆహారం ,ఆరోగ్యం, పిల్లలు యొక్క పోషణ స్థితి, ఊబకాయ సమస్యల గురించి తెలియజేయడం జరిగింది. అనంతరం పక్వాడ కార్యక్రమం పై గ్రామంలోని పుర వీధుల్లో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో, సర్పంచ్ రామాంజనేయ రెడ్డి, ఐసిడిఎస్ సూపర్వైజర్ హసీనా, అంగన్వాడి కార్యకర్తలు, మహిళపోలీసు, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

# బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి



యర్రగుంట్ల మేజర్ న్యూస్ మహాత్మ జ్యోతిరావు పూలే ఆదర్శప్రాయుడని ఆయన పోరాట ఫలితంగానే అన్ని హక్కులు సాధించుకోగలిగా మని బీసీ సంక్షేమ సంఘం నాయకులు ఎస్. రాధా కృష్ణ, జంగంభాస్కర్ అన్నారు. శుక్రవారం మహాత్మా జ్యోతిరావు జయంతిని పురస్కరించుకొని స్థానిక నాలుగు రోడ్ల కూడలిలోని అల్ల సాని పెద్దన సర్కిల్ నందు ఆయన జయంతి వేడుకలను బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. బిసి సంక్షేమ సంఘం నాయకులు మహాత్మ జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాల వేసి టెంకాయ కొట్టి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లా డుతు అణగారిన వర్గాల వారి హక్కుల ్ కోసం స్త్రీల మానవత్వం కోసం పోరాడిన గొప్ప సంఘసంస్కర్త వ్యక్తిగత జీవితాలను సమాజం కోసం త్యాగం చేసిన గొప్ప వ్యక్తుల్లో మహాత్మ జ్యోతిరావు కు పూలే ఒకరిని, మహాత్మ జ్యోతిరావు పూలే చూపిన మార్గంలోనే ప్రతి ఒక్కరూ త్రి నడవాల్సిన అవసరం ఉందని అన్నారు. బడుగు బలహీన వర్గాల జీవితాల్లో ఆ వెలుగులు నింపిన సంస్కర్త కవి రచయిత విమర్శకుడు మహాత్మా పూలే ఆలోచనలను, ఆచరిస్తూ ఆయన ఆశయాలను సాధించడమే మనం ఆయనకు ఇచ్చే ఘనమైన నివాళి అని అన్నారు. ఆయన బ్రాహ్మణుల పాలనకు వ్యతిరేకంగా తిరుగుబాటు చేసి రైతులు, కులాల ఇతర ప్రజల హక్కుల కోసం పోరాడారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో యర్రగుంట్ల బీసీ సంక్షేమ సంఘం నాయకులు , బెస్త లక్ష్మీనారాయణ, సెల్ పాయింట్ రాజా, శ్రీనివాసులు, రామాంజ నేయులు, నాగరాజు, శ్రీను, బాబు, శ్రీనివాసులు, వెంకటరాముడు తదితరులు పాల్గొన్నారు.

# ఎన్టీఆర్ సుజల స్రవంతి వాటర్ ప్లాంట్ ప్రారంభం

## ఎమ్మెల్యే పుత్త కృష్ణ చైతన్య రెడ్డి



కమలాపురం మేజర్ న్యూస్ అందరికీ శుద్ధి జలాలు అందించాలన్న ఉద్దేశంతోనే అందరికీ అందుబాటులో ఉండే విధంగా వాటర్ ప్లాంట్ ను ఏర్పాటు చేశారని ఎమ్మెల్యే కృష్ణ చైతన్య రెడ్డి తెలిపారు శుక్రవారం మూడురోడ్ల కూడలిలో ఏర్పాటు చేసిన ఎన్టీఆర్ సుజల స్రవంతి వాటర్ ప్లాంట్ ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలందరికీ శుద్ధి జలాలు అందించాలన్న ఉద్దేశంతోనే అందరికీ అందుబాటులో ఉండే విధంగా ఈ వాటర్ ప్లాటు ఏర్పాటు చేశారని ఆరోగ్యం గా ఉండేందుకు ప్రతి ఒక్కరూ ఈ నీటిని తీసుకెళ్లవచ్చునారు అందరికీ వాటర్ ప్లాంట్ లో బాగా శుద్ధి చేసిన జలాలనే అందివాలన్నారు ఇక్కడ వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేయడం వలన అందరికీ అందుబాటులో ఉంటుందన్నారు పార్టీలకు అతీతంగా ఎవరైనా ఇక్కడికి వచ్చి నీళ్లను తీసుకెళ్లవచ్చునని ఆయన తెలిపారు కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రజా ఆరోగ్యం పై శ్రద్ధ చూపుతున్నారని ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా ఉండాలనే ముఖ్యమంత్రి యొక్క ఆశయమన్నారు ఇలాంటి వాటర్ ప్లాంట్లను ప్రతి గ్రామంలో ఏర్పాటు చేసే స్వచ్ఛమైన నీరు అందే విధంగా కృషి చేస్తానన్నారు నీటిని శుద్ధి చేసి మినరల్ కలపడం వలన ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయన్నారు గ్రామీణ ప్రాంతాలలో నీటి పైపులు పగిలి నీరు కలుషితం అవుతుందని దానివలన ఎక్కువ శాతం ప్రజలు ఆరోగ్యం పాలవుతున్నారన్నారు ఇలాంటి సమస్యలు ఉండి ప్రజలను కాపాడేందుకే శుద్ధి జలాల వాటర్ ప్లాంట్ ను ఏర్పాటు చేస్తున్నామన్నారు ఈ కార్యక్రమంలో వాసుదేవ రెడ్డి, రాఘవరెడ్డి ఖాదర్ బాషా, దివాకర్ రెడ్డి,కంకర సుబ్బారెడ్డి, ధర్మారెడ్డి,దాది రామయ్య, జంపాల నరసింహారెడ్డి, గోపాల్ యాదవ్ టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# పూలేకు శ్రీనివాసరెడ్డి ఘన నివాళి

కడప మేజర్ న్యూస్: మహాత్మ జ్యోతిరావు పూలే 198వ జయంతి ని పురస్కరించుకొని టిడిపి రాష్ట్ర పొలిట్ బ్యూరో సభ్యుడు, కడప జిల్లా అధ్యక్షుడు శ్రీనివాసరెడ్డి శుక్రవారం పాత బస్టాండ్ కూడలిలో ఉన్న మహాత్మ జ్యోతిరావు పూలే విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అణగారిన వర్గాల అభివృద్ధి కోసం, విద్యాభివృద్ధి కోసం కృషిచేసిన పూలే గొప్ప సంఘసంస్కర్త అని ఆయన కొనియాడారు. అంటరానితనం, బాల్య వివాహాలకు వ్యతిరేకంగా పోరాడిన మహోన్నత వ్యక్తి పూలే అని అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# వైవియులో క్యాంపస్ డ్రైవ్‌లో 15 మంది విద్యార్థులు ఎంపిక



వైవీయూ ఎంబీఏ శాఖ అధిపతి డాక్టర్ పి. సరిత ఆధ్వర్యంలో రిలయన్స్ రిటైల్ సంస్థ నిర్వహించిన క్యాంపస్ డ్రైవ్ కి విస్తృత స్పందన లభించింది. రాతపరీక్ష, గ్రూప్ డిస్కషన్, ఇంటర్వ్యూల ద్వారా విద్యార్థుల ప్రతిభను గుర్తించి ఉద్యోగాలకు ఎంపిక చేశారు. ఏటా రూ2.75 లక్షల వేతనం, పీఎఫ్, హెల్త్ ఇన్సూరెన్స్ వంటి పలు సౌకర్యాల ను సంస్థ కల్పిస్తుందని రిలయన్స్ లిమిటెడ్ మేనేజర్ భాను ప్రకాశ్ తెలిపారు. సంస్థలో లభించే ఉద్యో గ అవకాశాలు, భవిష్యత్తు ఎదుగుదల గురించి అవగాహన కల్పించారు. డీన్ వై.సుబ్బరాయుడు విజేతలను అభినందించారు. బీ.వో.ఎస్ ..ఛైర్మన్ డా.బి.గంగయ్య మాట్లా డుతూ మంచి అవకాశాలను సద్విని యోగం చేసుకోవాల న్నారు. ఎంబీఏ శాఖ అధిపతి డాక్టర్ పి.సరిత మాట్లాడుతూ రిలయన్స్ సంస్థ ఎంపికలకు రావడం పట్ల హర్షణీయమన్నారు. ఈ కార్యక్రమలో రిలయన్స్ లిమిటెడ్ సీనియర్ మేనేజర్ కె.సుమన్, ఎన్. మాధవి ఏంబీఏ. సహ ఆచార్యులు డా.వరప్రభాకర్, అధ్యాపకులు పి, రాజ శేఖర్, అనిల్ దేవకుమార్, సుధీర్‌కుమార్, వెంకటరమణ పాల్గొన్నారు.



## ట్రిపుల్ ఐటీ లో వ్యాసరచన పోటీలు

వేంపల్లె, మేజర్ న్యూస్: బిఆర్ అంబేద్కర్ జయంతిని పురస్కరించుకుని ఇడుపులపాయ ట్రిపుల్ ఐటీలో విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. శుక్రవారం ఎస్సీ, ఎస్టీ సెల్, జాతీయ సామాజిక సేవా వారి ఆధ్వర్యంలో అట్టడుగు వర్గాలను ఉద్ధరించడంలో విద్య యొక్క పాత్ర అనే అంశంపై వ్యాసరచన పోటీ లు నిర్వహించారు. పోటిలకు 110 మంది విద్యార్థులు హాజరైనారు. అంబేద్కర్ జయంతి రోజున విజేతలకు బహుమతులు అందజేయడం జరుగుతుందని ట్రిపుల్ ఐటీ ఎస్సీ, ఎస్టీ సెల్ అధ్యక్షుడు డాక్టర్ కళ్యాణ చక్రవర్తి తెలిపారు. ట్రిపుల్ ఐటీ డైరెక్టర్ కుమార స్వామి గుప్తా, పరిపాలన అధికారి డాక్టర్ రవికుమార్ ఆదేశాలు మేరకు వ్యాస రచన పోటీలు నిర్వహించినట్లు చెప్పారు. కార్యక్రమంలో జాతీయ సామాజిక సేవ కో ఆర్డినేటర్ డా. దీప్తి, డా. కోనప్ప, అధ్యాపకులు మణికిరణ్, వేమయ్య, మేరీ మాధవి, డా. సువర్ణ, విద్యార్థులు పాల్గొన్నారు.





# ఇష్టంగా చదివి అనుకున్నది సాధించాలి

## కడప ఎమ్మెల్యే రెడ్డప్ప గారి మాధవి

కడప మేజర్ న్యూస్: ఇష్టంగా చదివి అనుకున్నది సాధించాలని ప్రభుత్వ విప్, కడప ఎమ్మెల్యే రెడ్డప్ప గారి మాధవి పేర్కొన్నారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన సర్వేపల్లి రాధాకృష్ణ విద్యార్థి మిత్ర పథకంలో భాగంగా నగరంలోని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో శుక్రవారం విద్యార్థినిలకు నోటు పుస్తకాలు పంపిణీ చేశారు. విద్యార్థినీ లు, ఎన్ సిసి ఆధ్వర్యంలో సీఎం రిలీఫ్ ఫండ్ కు తమ వంతు సహకారంగా విరాళం అందించినందుకు ఎమ్మెల్యే వారిని అభినందించారు. కార్యక్రమంలో అధికారులు, కళాశాల ప్రిన్సిపల్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# యోగి వేమన విశ్వవిద్యాలయానికి స్వర్ణ పతకం





పెండ్లిమర్రి మేజర్ న్యూస్ కాశ్మీర్ విశ్వవిద్యాలయంలో ఈనెల నాల్గవ తేదీ నుండి ఏడో తేదీ వరకు జరిగిన అఖిలభారత అంతర విశ్వవిద్యాలయ పవర్ లిఫ్టింగ్ పోటీలలో యోగి వేమన విశ్వవిద్యాలయం స్వర్ణ పతకం లభించింది. విద్యార్థి డి.మురళీకృష్ణ 59వ కేజీల విభాగంలో బంగారు పతకం సాధించారు. యోగి వేమన విద్యాలయానికి ఈ పతకం అయిదవది. మురళీకృష్ణ, నారాయణమ్మ బి.పి.ఎడ్ కళాశాలలో బి.పి.ఎడ్ రెండో సంవత్సరం చదువుతున్నారు. గత ఏడాది విశ్వవిద్యాలయానికి బంగారు పతకం సాధించడంతో వైవియూ క్రీడా బోర్డు ద్వారా రూ. 30 వేల క్యాష్, ప్రతినెల పదివేల రూపాయల పారితోషకం అంద జేశాం. తద్వారా మంచి పోషకాలతో ఆహా రం తీసుకోవడంవల్ల తాజాగా బంగారు పతకాన్ని డి.మురళీకృష్ణ సాధించారు. మురళీకృష్ణ ఈ పోటీల్లోనే కాక అంతర్జాతీయ క్లాసికల్ పవర్ లిఫ్టింగ్ పోటీలలో ప్రపంచ రికార్డు సాధించడం గమనార్హం. ఈ పథకం సాధించిన మురళీకృష్ణను యోగి వేమన విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య అల్లం శ్రీనివాసరావు, కులసచివులు ఆచార్య పుత్తా పద్మ, ప్రధానాచార్యులు ఆచార్య ఎస్ రఘునాథరెడ్డి, క్రీడా బోర్డు కార్యదర్శి డాక్టర్ కే రామసుబ్బారెడ్డి మరియు వ్యాయామ విద్య మరియు క్రీడా శాస్త్రాల విభాగ సిబ్బంది అభినందనలు తెలియజేశారు

# విద్యార్థులు పరిశ్రమలు నెలకొల్పి ఉద్యోగాలు ఇచ్చే స్థాయికి ఎదగాలి

## వైవియు వైస్ ఛాన్సిలర్ ప్రొఫెసర్ అల్లం శ్రీనివాసరావు



ప్రొద్దుటూరు, మేజర్ న్యూస్: విద్యార్థులు పరిశ్రమలు నెలకొల్పి ఉద్యోగాలు ఇచ్చే స్థాయికి ఎదగాలని వైవియు వైస్ ఛాన్సిలర్ ప్రొఫెసర్ అల్లం శ్రీనివాసరావు అన్నారు. గురువారం స్థానిక కొర్ర పాడు రోడ్డు లోని వైఎస్ఆర్ ఇంజనీరింగ్ కళాశాలలో కళాశాల ప్రిన్సిపాల్ జయరామిరెడ్డి అధ్యక్షతన కళాశాల డే సెలబ్రేషన్స్‌కు ఆయన ముఖ్య అతిథిగా విచ్చేశారు. ముందుగా కళాశాల ప్రిన్సిపాల్ జయరామిరెడ్డి కళాశాల వార్షిక నివేదికను చదివి వినిపించారు. ఈ సందర్భంగా వైస్ ఛాన్సిలర్ ప్రొఫెసర్ అల్లం శ్రీనివాసరావు మాట్లా డుతూ రాయలసీమ ప్రాంతం మీద అభిమానం, ఇక్కడ విద్యా వ్యవస్థ ను ఉత్తర భారతదేశంతో పోటీ పడేలా చేసేందుకే తాను విక్రమసింహా పురి యూనివర్సిటీ వైస్ ఛాన్సిలర్ గా వచ్చానని తెలిపారు. పట్టుదలతో ఉన్నత స్థాయికి చేరాలని సూచించారు. విద్యార్థులలో దాగిన ప్రతిభను వెలికితీసి, కష్టపడితే ఉన్నత లక్ష్యాన్ని సాధించవచ్చని వివరించారు. నిజమైన సక్సెస్ అంటే గ్రోత్‌తో ఎథిక్స్, హానెస్ట్, డిసిప్లేన్ వుంటే జీవితంలో రాణిస్తారని తెలిపారు. ప్రతి రంగంలో కాలానుగుణంగా మార్పులు వస్తుంటాయని, అది విద్యకు అతీతం కాదని, నూతన విద్యా విధానం ప్రతి విద్యార్థికి విశేష ప్రయోజనాలు ఉన్నాయని, కామర్స్ విద్యార్థులు నూతన విద్యా విధానం ద్వారా ఇంజనీరింగ్, మెడిసిన్ చేసే అవకాశం కల్పించిందని వివరించారు. విద్యార్థులు పట్టుదలతో ఉన్నత స్థాయికి చేరాలని తెలిపారు. వైవియు రిజిస్ట్రార్ ప్రొఫెసర్ పద్మ మాట్లాడుతూ యువత బంగారు భవిష్యత్తు కోసం పాటు పడాలన్నారు. కళాశాలలో చేరిన విద్యార్థులు జ్ఞానం పెంపొందించుకొని కళాశాల నుండి సగర్వంగా బయటికి వెళ్లాలని సూచించారు. గతంలో ఇంజనీరింగ్, డిప్లొమా, ఎంసీఏ చదివిన విద్యార్థులు ప్రస్తుతం విదేశాల్లో మంచి స్థాయిలో వున్నారని, వారిని ఆదర్శంగా తీసుకుని వృద్ధిలోకి రావాలని వివరించారు. విద్యార్థులు కమ్యూనికేషన్ స్కిల్స్, సాఫ్ట్ స్కిల్స్ ను పెంపొందించుకోవాలని సూచించారు. ప్రొద్దుటూరు మార్కెటింగ్, ఎకనామిక్ నాలెడ్జ్ కు పెట్టింది పేరు, ఇక్కడ విద్యార్థులు వాటితో ఉన్నత స్థాయికి చేరాలన్నారు. విద్యార్థులు సమయాన్ని సద్వినియోగం చేసుకొని కొత్త టెక్నాలజీ నేర్చుకోవాలన్నారు. అబ్బాయి బిడియం వీడి గతంలోలా ముందుకు వెళ్లాలని సూచించారు. అనంతరం కళాశాలలో నిర్వహించిన పలు రకాల పోటీలలో విజేతల ు బహుమతులు అందజేశారు. కళాశాల డీన్ వెంకట రమణయ్య, మెకానికల్ ఇంజనీరింగ్ ప్రొఫెసర్ జయచంద్రారెడ్డి, కంప్యూటర్ సైన్స్ ప్రొఫెసర్ నాగరాజ ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# జ్యోతిరావు పూలేకు ఘన నివాళులు

### ఆర్‌సిపి రాష్ట్ర కార్యదర్శి రవిశంకర్ రెడ్డి



కడప, ఎడ్యుకేషన్, **మేజర్‌న్యూస్:** మహాత్మా జ్యోతి రావు పూలే భారతదేశంలో మొదటి సామాజిక విప్లవకారుడని, దేశంలో అంటరానితనానికి సామాజిక వివక్షతకు వ్యతిరేకంగా, పోరాటాన్ని ప్రారంభించిన తొలి తరం పోరాటయోదుడని, నేటి తరానికి జ్యోతిరావు పూలే ఎంతో ఆదర్శప్రాయుడని రాయలసీమ కమ్యూనిస్టు పార్టీ రాష్ట్ర కార్యదర్శి రవిశంకర్ రెడ్డి అన్నారు. శుక్రవారం పాత బస్టాండ్‌లోని పూలే విగ్రహానికి ఆయన పూలమాలవేసి నివాళులర్పించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సామాజిక న్యాయానికి, సామాజిక అంశాలకు ప్రాధాన్యత పెరుగుతున్న ప్రస్తుత రోజుల్లో, మతోన్మాద బిజెపి ప్రభుత్వం సామాజిక న్యాయానికి తూట్లు పొడుస్తూ సామాజిక బడుగు బలహీన వర్గాల ప్రజలను అనగతొక్కుతున్న నేపథ్యంలో మనమందరం జ్యోతిరావు పూలేను ఆదర్శంగా తీసుకోవాలని ఆయన అడుగుజాడల్లో నడవాలని ఆయన సూచించారు. అణచివేయబడుతున్న ప్రజలకు జరుగుతున్న అన్యాయంపై పోరాడాల్సిన అవసరం ఉందని అలాంటి తాడిత పీడిత ప్రజలను ఐక్యం చేసి వారికోసం ఉద్యమించినప్పుడే జ్యోతిరావు ఆశయాలను నెరవేర్చిన వారం అవుతామని ఆయన తెలిపారు. అగ్రకులాల నాడు అగ్రకులాల ఆధిపత్యం మహిళలకు చదువు వద్దని వారిని వంటింటికే పరిమితం చేసిన రోజుల్లో జ్యోతిరావు పూలే తన భార్యకు విద్యను నేర్పించి మహిళలందరికీ విద్యను అందించాలని దేశంలోనే మొదటి మహిళా పాఠశాలలను నెలకొల్పి అందులో మహిళ ఉపాధ్యాయురాలని నియమించిన ఘనత జ్యోతిరావు పూలే కు దక్కుతుందని, ఈరోజు మహిళలలో చదువు లేని వారంటూ ఎవరు లేకపోవడానికి జ్యోతిరావు కుటుంబమే ఆదర్శమని ఆయన అభివర్ణించారు. దేశ మహిళలకు విద్యను ప్రసాదించిన జ్యోతిరావు, సావిత్రిబాయి పూలే వారికి భారతరత్న వార్డు ఇవ్వాలని డిమాండ్ చేశారు.

# విద్యనే ఆయుధంగా మలుచుకున్న గొప్ప యోధుడు మహాత్మ జ్యోతిరావు పూలే

**అట్లూరు, మేజర్‌న్యూస్:** అట్లూరు మండల పరిధిలోని వేమలూరు గ్రామంలో శుక్రవారం మహాత్మ జ్యోతిరావు పూలే 198వ జయంతి వేడుకలను జాతీయ బీసీ సంఘం జిల్లా అధ్యక్షుడు బుర్రి రాజగోపాల్ యాదవ్, దళిత సంఘాలు, ప్రజా సంఘాల నాయకుల ఆధ్వర్యంలో ఆయనచిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా బుర్రి రాజగోపాల్ యాదవ్ మాట్లాడుతూ పూలే బడుగు బలహీన వర్గాల కోసం నిరంతరం పోరాడిన గొప్ప వ్యక్తి అని విద్యనే ఆయుధంగా మలుచుకున్న యోధుడని విద్య సామాజిక న్యాయం కోసం అలుపెరుగని పోరాటం చేసిన గొప్ప యోధుడన్నారు పూలే జీవితాన్ని స్పూర్తిగా తీసుకొని నేటి యువత ముందుకెళ్లాలని పిలుపునిచ్చారు అనంతరం దళిత సంఘాలు, ప్రజా సంఘాల నాయకులు మాట్లాడుతూ భారతదేశంలో అంటరానితనం సామాజిక రుగ్మతలపై పోరాడిన యోధుడు మహాత్మ జ్యోతిరావు పూలే అన్నారు కుల వ్యవస్థ తో తీవ్రంగా పోరాడుతూ కాలానికి, సమాజానికి ఎదురెల్లి సమాజంలో అందరికీ కూడా స్వేచ్ఛ సమానత్వం ప్రజలందరూ ఐక్యంగా ఉండేందుకు పాటుపడిన దీశాలి పూలే అన్నారు ఆడబిడ్డలకుచదువు ఎంతో ముఖ్యమని వారికోసం నిరంతరం ఎంతో శ్రమించారని వితంతువుల బిడ్డలు అనాథలు కాకూడదని వారికి అండగా నిలబడిన నిస్వార్థ సేవకుడు పూలే అని కొనియాడారు ప్రతి ఒక్కరు కూడా పూలే ఆశయ సాధనకు కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు ఈ కార్యక్రమంలో దళిత, ప్రజా సంఘాల నాయకులు బీసీ సంఘాల నాయకులు పాల్గొన్నారు

# వీరాపునాయునిపల్లి మండల సమైక్య అధ్వర్యంలో ఉద్యోగ మేళా




**వీయన్‌పల్లి, మేజర్‌న్యూస్ :** పీడీ ఆనంద్ నాయక్ అనుమతి తో ఏపీఎం భాగ్యమ్మ ఆధ్వర్యంలో ఆదిత్య బిర్లా గార్మెంట్స్ పులివెందుల కంపెనీ 100 మందితో జాబ్ మేళా. ఫ్యాక్టరీ హెచ్ఆర్ అడ్మిన్ కిరణ్ మాట్లాడుతూ ఆదిత్య బిర్లా గార్మెంట్స్ ఫ్యాక్టరీ వారు ప్రభుత్వ అనుమతితో మండలంలోని గ్రామీణ ప్రాంత 18నుంచి 35 సంవంత్సరాల మహిళలకు పొదుపు సంఘాల మహిళలకు ఆర్థిక భరోసా కల్పిస్తూ ఉదయం తొమ్మిది నుంచి సాయంత్రం 5:30 వరకు పనిదినంగా వుంటూ వారికీ ఇంటివద్దకే బస్ సౌకర్యం కల్పించబడును. శుక్రవారం డిఆర్డిఏ పిడి ఆనంద్ నాయక్ మరియు ఏపీఎం భాగ్యమ్మ ఆధ్వర్యంలో వంద మందికి పైగా ఇంటర్వ్యూలు నిర్వహించారు. సెలెక్ట్ ఐన వారికీ తక్షణమే ఉద్యోగం ఇవ్వబడునని, ఇంకా ఇంట్రెస్ట్ వున్నవారు ఆదిత్య బిర్లా గార్మెంట్స్ పులివెందుల హెచ్ ఆర్ కిరణ్ :7780376816 నంబర్ కి కాల్ చేయమని తెలిపారు.

# బహుజన విద్యా ప్రధాత మహాత్మా జ్యోతి రావు పూలే కృషి మరువలేనిది

**కలసపాడు, మేజర్‌న్యూస్:** బహుజన విద్యా ప్రదాత మహాత్మా జ్యోతి రావు పూలే 198 జయంతి వేడుకల సందర్భంగా కలసపాడు మండలంలోని కొండపేటలో శుక్రవారం పూలే చిత్ర పటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆంధ్ర ప్రదేశ్ దళిత వేదిక రాష్ట్ర సంక్షేమ కార్యదర్శి యోహాను మాట్లాడుతూ మహనీయుల ఆశయాలకు అనుకూలంగా కుల మత భేదములు లేకుండా సేవలందించిన మహాత్మ జ్యోతీ రావు పూలే గొప్ప నాయకుడని వీరిని ఒక బీసీ వర్గానికే కాకుండా అందరికీ ఉపయోగ పడే వ్యక్తి కులం కాకుండా అందరికీ చదువు ఉండాలి అందరికీ ఓటు హక్కు ఉండాలి సమానత్వం ఉండాలని కోరుకుంటూ తన దృక్పథాన్ని ముందుకు తెచ్చిన గొప్ప నాయకులలో మహాత్మారావు పులే గారని అలాగే డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారు బాబు జగజీవన్ రావు గారు మరి ఎందరో నాయకులు అన్ని విధాలుగా పోరాడి మహిళలకు చదువు అనేది ముఖ్యమని మహిళలు కూడా సమానంగా ఉండాలని ఎన్నో త్యాగాలు చేసి అందరికీ సమానత్వం గుడులలో బడులలో ఉద్యోగరీత్యా అందరికీ సమానంగా ఉండాలని చేసిన మహనీయులలో మహాత్మాజ్యోతిరావు పులే గారి పాత్ర ఎంతో గొప్పదని ఆయన పేర్కొన్నారు. అందువలన అన్ని కులాలు అన్ని సంఘాలు మహాత్మాజ్యోతి రావు పులే గారి జయంతిని చేసుకోవడం చాలా గొప్ప దినంగా వర్ణించిన రోజు ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ దళిత వేదిక జిల్లా అధ్యక్షుడు చిన్న ఓబీగాండ్ల ఒబయ్య , బద్వేలు నియోజక వర్గం నాయకులు సగిలి పెద్ద గురయ్య పొరుమామిళ్ళ మండల కార్యదర్శి ఎల్ ఆనంద్ బాస్ స్వచ్ఛంద సేవా సంస్థ జిల్లా కో ఆర్డినేటర్ కిన్నెర శేఖర్ బాబు తదితరులు పాల్గొని పూలమాల వేయడము జరిగింది.

## కానగుడూరులో 35 బస్తాలు రేషన్ బియ్యం పట్టివేత

**దువ్వూరు, మేజర్‌న్యూస్:** మండలంలోని కానగూడూరు గ్రామంలో అంగన్వాడి పాఠశాల పక్కన గల వాటర్ ట్యాంక్ వెనుక రేకుల షెడ్డులో కలరి సుబ్రహ్మణ్యం దాచిన 35 బస్తాలు రేషన్ బియ్యం కడప వియిజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్‌మెంట్ అధికారి మల్లికార్జున స్వాధీనం చేసుకున్నారు. శుక్రవారం తనకు అందిన సమాచారం మేరకు 35 బస్తాలు, సుమారు 1750 కిలోలు ఉన్నాయని ఆయన తెలిపారు. వీటి విలువ 80,500 రూపాయలు ఉంటుందన్నారు. అర్హులైన ప్రజల నుండి పిడిఎస్ బియ్యం తక్కువ ధరకు సేకరించడం అక్రమంగా నిల్వ చేయడం, బ్లాక్ మార్కెట్‌లో విక్రయం చేసి ప్రభుత్వాన్ని మోసం చేయడం ద్వారా అధికారులు పంచనామా ద్వారా స్వాదీనం చేసుకొని తదుపరి చర్య నిమిత్తం పంచనామాను పోలీస్ స్టేషన్ నందు అప్పగించడం జరిగింది. పంచనామా మేరకు దువ్వూరు పోలీస్ స్టేషన్ నందు కేసు నమోదు చేయడం జరిగిందని ఆయన తెలిపారు.

## లీలావతి వృద్ధుల ఆశ్రమానికి నిత్యావసర వస్తువుల వితరణ



**లింగాల, మేజర్‌న్యూస్:** లింగాల మండలంలోని ఇప్పట్ల సమీపాన ఉన్న లీలావతి వృద్ధుల ఆశ్రమానికి కావలసిన ముడిసరుకులు, ఉన్నతుమ్మలపల్లె యురేనియం కార్పొరేషన్‌లోని స్.మ్. స్. కంపెనీ తరపున సి.వి.ఓ. ఖలీల్ సౌదాగర్ డీజీమ్ హెచ్ఆర్, శకుల సురేష్ బాబు, లీలావతి వృద్ధుల ఆశ్రమానికి కావలసిన ముడిసరుకులు, ఆహార ధాన్యాలు, మంచాలు, బీరువాలు, నిత్యావసర వస్తువులను ఆశ్రమానికి అందించారు. సదరు ఆశ్రమ యజమాని శ్రీ కిరణ్ రెడ్డి మరియు కేర్ టేకర్ రసూల్, స్మ్స్ కంపెనీ యజమాన్యానికి ధన్యవాదాలు తెలుపుతూ పేద ప్రజలకు సహాయం చేయడంలో తల్లి లాంటి వారిని కొనియాడారు.

# ఆంజనేయ స్వామి ఆలయంలో వృద్ధుడు మృతి



**పులివెందుల అర్బన్, మేజర్‌న్యూస్ :** పులివెందుల పట్టణంలోని అలవలపాడు రోడ్డులో ఉన్న తూర్పు ఆంజనేయస్వామి ఆలయంలో వృద్ధుడు మృతి చెందాడు. స్థానికుల కథనం మేరకు పులివెందుల పట్టణం రోటరీ పురానికి చెందిన పసుపులేటి వెంకటరమణ మద్యం సేవించి ఆలయంలో నిద్రపోయినట్లు స్థానికులు తెలిపారు. అయితే వెంకటరమణకు మద్యం తాగే అలవాటు ఉందని, అలాగే అతనికి అనారోగ్యంతో ఫిట్స్ కూడా వస్తూ ఉండేవని కుటుంబ సభ్యులు తెలిపారు. వెంకటరమణ మృతి పై తమకు ఎలాంటి అనుమానాలు లేవని కుటుంబ సభ్యులు తెలిపారు.

# శానిటేషన్ ,సెక్యూరిటీ కార్మికులు జీతాలు చెల్లించాలి

### సీ.ఎం. చంద్రబాబు నాయుడుకు సిఐటియు జిల్లా కమిటీ విజ్ఞప్తి



**కడప ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్ :** రిమ్స్ జిజిహెచ్ ఏర్పడి నప్పటి నుంచి శానిటేషన్, సెక్యూరిటీ కార్మికులు పనిచేస్తున్నారు. అప్పట ినుంచి వివిధ రూపాల్లో ఏ1 కాంట్రాక్టు పరిధిలో సబ్ కాంట్రాక్టర్‌గా బాలనా రాయణ రెడ్డి పని చేస్తున్నారు .అయితే ప్రభుత్వ లేబర్ నామ్స్ పాటించ కుండా, వేతనాలు అడిగితే తీసేయడం, తొలగించడం, బెదిరించడం భ యాందోళన సృష్టించి, ఇబ్బందులకు గురి చేస్తున్నారు. అక్కడ కొంతమంది సూపర్వైజర్స్ మహిళా కార్మికులను వ్యంగ్యంగా మాట్లాడుతున్నారు. జీవో నెంబర్ 549 ప్రకారం 16,000 జీతం ఇవ్వాల్సి ఉండగా, కేవలం దాదాపు కొందరికి రూ.10000, మరికొందరికి రూ.12403లు మాత్రమే ఇస్తున్నా రు. సక్రమంగా ఈ రోజుకి ఈపీఎఫ్, ఈఎస్ఐ, అప్డేట్ వుండడం లేదు మరికొందరికి పూర్తిగా కట్టడం లేదు. సెక్యూరిటి వారికి రూ.10000 మత్రమే చెల్లిస్తున్నారు. కార్మికులు అడిగితే ఏదో ఒక కారణం చెప్పి కార్మికు లను నోటిసు ఇవ్వకుండ విధులకు రావద్దని మౌఖికంగా హుక్కుమ్ జారీ చేస్తున్నారు. ఇందుకు నిదర్శనం ఇటీవల ఒక సూపర్వైజర్ ను,3 సెక్యూ రిటీ కార్మికుల్ని తొలగించడం జరిగినది . అంతేకాకుండా జి జి హెచ్ రిమ్స్‌లో కార్మికులకు సరిగా ఈ ఎస్ ఐ పిఎఫ్, ఏ 1పరిధిలో పనిచేస్తున్న సబ్ కాంట్రాక్టర్ సరిగా కట్టడం లేదు. అలాగే సుబ్బారాయుడు అనే సూపర్ వైజర్ మహిళ శానిటేషన్ కార్మికులను మానసికంగా వేధింపులకు గురి చేస్తున్నారు. ముఖ్యంగా ఫోక్సో కమిటీ వుండాలి , కాని కమిటి లేదు.కనుక మహిళలకు రక్షణ కల్పించి, తొలగించిన కార్మికులను విధులకు తీసుకో వాలని విజ్ఞప్తిచేస్తున్నామన్నారు.

# ఆదర్శ పాఠశాలలో 6 వతరగతి పరీక్ష తేదీ మార్పు

కడప ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్: ఆంధ్రప్రదేశ్ ఆదర్శ పాఠశాలలలో 2025 26 విద్యా సంవత్సరములో 6వ తరగతిలోనికి ప్రవేశమం కొరకు,ప్రవేశపరీక్ష తేదీ 20.04.2025 నుండి 21.04.2025 నకు మార్చబడినది వై.యస్.ఆర్ జిల్లాలోని మోడల్ స్కూల్స్ (ఆదర్శ పాఠశాలల)లో 2025 2026 విద్యా సంవత్సరమునకు '6' వ తరగతి లో విద్యార్థులను నేర్చుకొనుటకై తేది 20.04.2025 (ఆదివారం) జరగబోవు ప్రవేశ పరీక్ష ఈస్టర్ పండుగ సందర్భంగా తేది 21.04.202.5 వకు మార్చబడినది. కావున దయచేసి ఈ ప్రవేశ పరీక్షతేదీ మార్పుని గనునించి దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు ఏ మండలములో ఆదర్శ పాఠశాలలు పనిచేయుచున్నవో ఆ పాఠశాలల యందే 21.04.2025 న ఉదయం 10.00 గంటల నుండి నుండి 12 గంటల వరకు నిర్వహించబడే ప్రవేశ పరీక్షకు హాజడుకావాలని విద్యార్థులు హాల్ టికెట్స్‌ని సంబంధిత వెబ్‌సైట్స్ వందు డౌన్ లోడ్ చేసుకోవాలని జిల్లా విద్యాశాఖాధికారి, డాక్టర్ యస్.షంషుద్దీన్ తెలిపారు.

## ప్రజలు సకాలంలో పన్నులు చెల్లించాలి



**పులివెందుల అర్బన్, మేజర్‌న్యూస్ :** మున్సిపాలిటీ రావాల్సిన అన్ని రకాల పన్నులు ప్రజలు సకాలంలో చెల్లించి మున్సిపల్ అభివృద్ధికి తోడ్పడాలని మున్సిపల్ కమిషనర్ రాముడు అన్నారు. శుక్రవారం మున్సిపల్ కార్యాలయంలో ఆయన సచివాలయ కార్యదర్శులు, నోడల్ అధికారులతో పన్ను వసూళ్ళ పై సమీక్షా సమావేశము నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలందరూ ఇంటి పన్ను, ఖాళీ స్థలము పన్ను బకాయిలపై రాష్ట్ర ప్రభుత్వము 50 శాతం వడ్డీ మాఫీ చేయడం జరిగిందన్నారు. కావున బకాయి ఉన్న గృహ యజమానులందరూ ఈనెల 30వ తేదీ లోగా పన్నులు చెల్లించి సదరు అవకాశమును సద్వినియోగము చేసుకోవాలని ఆయన కోరారు.ప్రస్తుత ఆర్థిక సంవత్సరమునకు సంబంధించి అనగా 2025-26 నకు ఆస్థి పన్ను ఏక మొత్తముగా చెల్లించిన ఐదు శాతం రిబేట్ పొందవచ్చు అన్నారు. అలాగే సచివాలయ ఉద్యోగులు కూడా ప్రజల నుంచి పన్ను చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన ఆదేశించారు. ప్రజలందరూ రాష్ట్ర ప్రభుత్వము వారు కల్పించిన సువర్ణ అవకాశమును వినియోగించుకొని పన్నులు చెల్లించి మునిసిపాలిటీ అభివృద్ధికి తోడ్పడవలసినదిగా మున్సిపల్ కమిషనర్ రాముడు కోరారు.